జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 16 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 162 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

**రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా విడుదల**

**ఎమ్మెల్యే పాయంతో కలసి విడుదల చేసిన మంత్రి తుమ్మల**

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని మంత్రి

మిగతా 2లో..

## గ్యాస్ ఈకెవైసికి నేటితో ముగియనున్న గడువు

హైదరాబాద్,ఆగస్ట్15): గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈకేవైసీని చేసుకోవాలని, ఈనెల 16వ తేదీ సాయంత్రంతో గడువు ముగియనుంది. పలు కంపెనీలకు చెందిన గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు వినియోగదారులకు మెసేజ్‌లు, ఫోన్‌లు చేసి ఈకేవైసీని తప్పనిసరిగా చేసుకోవాలని, లేకుంటే గ్యాస్ రాదని స్పష్టంగా

మిగతా 2లో..

# 'సప్తధార' రోడ్‌మ్యాప్

## ఇండియన్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార'

- భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం
- అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం
- సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం
- యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు
- జనగణనలో ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి
- దానితోనే దేశ అభివృద్ధి ప్రణాళికలు రచించగలం
- ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు
- ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే




న్యూఢిల్లీ,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోడీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూసగలమన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న

మిగతా 2లో..

## ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోడీ

- వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ
- తొలిసారిగా పూర్తిస్థాయి వందేమాతర గీతాలపన
- పూలవర్షం కురిపించిన వాయుసేన హెలికాప్టర్లు
- ప్రత్యేక ఆకర్షణగా మోడీ వస్త్రధారణ
- బాందనీ తలపాగాతో అకట్టుకున్న ప్రధాని

న్యూఢిల్లీ,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని దిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. దిల్లీలోని ఎర్రకోటపై



మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. అనంతరం జాతీయ గీతం 'జనగణమన'ను ఆలపించారు. ఆ సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాను మోసుకెళ్లాయి. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో..




# కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు

- సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది
- ఇప్పుడిప్పుడే కనిపిస్తున్న 31నెలల కృషి ఫలితాలు
- తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదన్న నమ్మకం
- అధికారంలోకి రాగానే 2లక్షల రుణామఫీ చేపట్టాం
- కీలక బాధ్యతగా ఉద్యోగ నియామకాలు
- ఇప్పటికే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- గ్రూప్ పరీక్షలను సమర్థంగా నిర్వహించాం
- త్వరలోనే ఇంటర్‌నేషనల్ స్పోర్ట్స్ నిర్వహణ
- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ రైజింగ్-2047' దిశగా అడుగులు
- ప్రజలనుద్దేశించి సీఎం రేవంత్ కీలక ప్రసంగం
- గోల్కొండలో జెండా ఎగరేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఊరూవాడన ఘనంగా పంద్రాగస్టు వేడుకలు
- తెలంగాణవ్యాప్తంగా మువ్వన్నెల రెపరెపలు

**విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన 32 నెలల్లో దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతూ సంక్షేమాన్ని విస్తరించామన్నారు. తమ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని సీఎం స్పష్టం చేశారు.**

హైదరాబాద్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు.సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని..

మిగతా 2లో..



## గోల్కొండ కోటలో త్రివర్ణపతాకం రెపరెప

తొలిసారి పూర్తిస్థాయి వందేమాతర గీతాలాపన

హైదరాబాద్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): గోల్కొండ కోటలో 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోల్కొండ కోటపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందానాన్ని స్వీకరించారు. ఇక, గోల్కొండ కోటపై తొలిసారిగా 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కోట ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ

మిగతా 12లో..



## రాష్ట్రపతి భవన్‌లో గ్రాండ్‌గా ఎట్ హోమ్ రిసెప్షన్

ప్రధాని నరేంద్ర మోదీ సహా ప్రముఖుల హాజరు

అతిథులకు ఆతిథ్యమిచ్చిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

న్యూఢిల్లీ,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేకంగా నిర్వహించే ఎట్ హోమ్ రిసెప్షన్ కార్యక్రమం ఎప్పటిలానే అత్యంత వైభవంగా జరిగింది. శనివారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆతిథ్యం ఇచ్చారు. భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, లోక్‌సభ ప్రస్తుత

మిగతా 12లో..

## తెలంగాణపై ఏపీ నీటి కుట్రలు

కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్‌కు లేఖ దుర్మార్గం

మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస గౌడ్




హైదరాబాద్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): తెలంగాణ నీటిపై ఏపీ మళ్లీ కుట్రలు మొదలు పెట్టిందని మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ ఈఎన్‌సీ చైర్మన్ కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకి లేఖ రాశాడు. ఆయన వాళ్ల రాష్ట్రం గురించి మాట్లాడాలి కానీ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా రివర్ బేసిన్‌లో ఉన్న ప్రాంతానికి కేవలం

మిగతా 12లో..

## రేషన్ కార్డు ఆత్మగౌరవ ప్రతీక

- పేదరికం నిర్మూలించే బలమైన అడుగు
- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్‌ఎస్
- రేషన్ కార్డులతో పాటు..సన్న బియ్యం ఘనత మాదే
- సంక్షేమ కార్యక్రమాలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఎవరేం చేశారో చర్చిస్తాం
- బీజేపీ, బీఆర్‌ఎస్ నాణెనికి బొమ్మా బొరుసు లాంటివి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీచేసిన సీఎం



సంగారెడ్డి,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): స్మార్ట్ రేషన్ కార్డు అనేది కేవలం ఒక ప్లాస్టిక్ కార్డు లేదా ఉచితంగా బియ్యం పొందే సాధనం మాత్రమే కాదని, పేదరికాన్ని నిర్మూలించే దిశగా వేసిన బలమైన అడుగని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ పేదవాడు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ నాడు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు. గతంలో ఇందిరాగాంధీని మెదక్ ఎంపీగా గెలిపించడం వల్లే ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. సంగారెడ్డి వేదికగా జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని లబ్దిదారులకు కార్డులను అందజేశారు.

మిగతా 2లో..

## ఇండోనేసియాలో భారీ భూకంపం

రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతగా నమోదు

భారీ భూకంపానికి 38 మంది మృతి

పలు ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు



ఫ్లోరెస్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): ఇండోనేసియాలో శనివారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 5.58 గంటలకు

మిగతా 12లో..

## సంగారెడ్డి సభలో రేవంత్ అబద్దాల ప్రచారం

**కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్న పెద్దమనిషి**

**మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు**

సిద్దిపేట,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. సంగారెడ్డిలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. దేశంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజునా చిల్లర మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి మరొకరు ఉండరని విమర్శించారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో

మిగతా 12లో..



# సంపాదకీయం

## హుందాతనం కోల్పోతున్న రాహుల్!

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్ధనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు. వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రిక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం కూడా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రధాని కన్నా ఎక్కువ కష్టపడాలి. ఎక్కువగా కృషి చేయాలి. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాహుల్ మంత్రిపదవిని చేపట్టేందుకు అంగీకరించలేదు. దీంతో ఆయనకు అధికారంలో ఉండడం ఎలా అన్నది కూడా తెలియదు. ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు మాత్రం ఎలా నమ్ముతారు. గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని రాహుల్, ఇప్పటికీ పదేపదే అవే తప్పులు చేయడంతో పాటు, రాజకీయ హుందాను కోల్పోతున్నారు. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధాన మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా మరింతగా దిగజారిన నేతగా ప్రజల్లో చులకన భావం మూటకట్టుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి నిజసానికి ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడు. ఇక ప్రధానిగా కావాలనుకంటున్న ఇతనికి వందిమాగధులు చేస్తున్న పొగడ్తలతో ఉబ్బిపోవడం తప్ప మరోటి తెలియడం లేదు. స్వయం ప్రకటితంగా ఇక తానే భావి ప్రధాని అనుకోవడంతో వచ్చిన మానసిక వైకల్యంగా చూడాలి. వీటిని అధిగమించితే తప్ప సమర్థనేతగా రాహుల్ రాణించడం కష్టం.

# 'సప్తధార' రోడ్‌మ్యాప్

మొదటిపేజీ తరువాయి..

జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు. 'నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోదీ పేర్కొన్నారు. అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. 'సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని సూచించారు. తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియన్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు. మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు. క్రెడిట్ వారే తీసుకున్నా ఫర్వాలేదని, కానీ బిల్లు పాసయి మహిళలకు గౌరవం దక్కాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. భారత్ ఇకపై చిన్న కలలతో ముందుకు వెళ్లలేదని, ఆలోచనా పరిధి విస్తృతం చేసుకునేందుకు ఉన్నత లక్ష్యాలు అవసరమని మోదీ పిలుపునిచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు ప్రపంచం మన వైపు చూసే తీరే మారుతుందని పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారపడి జీవించలేమని, స్వయం సమృద్ధి సాధించాలన్నారు. టెక్ ప్రపంచంలో చిప్‌ల విలువను భారతదేశం అర్థం చేసుకుంటోందని, అందుకే మూడు సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. సమీప భవిష్యత్తులో మరిన్ని సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పుడు ప్రతిభారతీయుడు స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ హయాంలో 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. అభివృద్ధి దిశగా దృఢ సంకల్పంతో పయనిస్తోన్న 140 కోట్ల మంది భారతీయులను ఆపడం అసాధ్యం అని పేర్కొన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల సంభవించిన విపత్తుల గురించి ప్రస్తావించారు. బాధిత కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుందని సంఘీభావం తెలిపారు. దేశంలో 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్తున్నాం. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ ద్వారా వంటగ్యాస్ సరఫరా చేస్తున్నాం. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం. వంద గిగావాట్ల అణు ఇంధనం సాధించడం మనలక్ష్యం అన్నారు. ఇటవలే హైడ్రోజన్ రైలును విజయంతంగా నడిపించాం. 90 ఏళ్లలో 30 శాతం మాత్రమే రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ జరిగింది. 10 ఏళ్లలో 70 శాతం రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేశాం. ఇటీవలే హైడ్రోజన్ రైలును విజయవంతంగా నడిపించామని అన్నారు. 50 లక్షల ఇళ్లకు సౌరశక్తి విద్యుత్ అందిస్తున్నాం. దేశంలో ఐదు న్యూక్లియర్ రియాక్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మోదీ తెలిపారు.అయితే స్వాతంత్య్ర వేడుకల్లో ఈసారి కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్, ఇతర ప్రొటోకాల్స్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.



## గ్యాస్ ఈకెవైసికి నేటితో ముగియనున్న గడువు

మొదటిపేజీ తరువాయి..

తెలియజేస్తున్నారు. ఇలా చేయకపోతే సబ్సిడీ రద్దవుతుందని, ఆంక్షలు విధించే అవకాశ ముందని పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో గ్యాస్ ఏజెన్సీల వద్దకు ఈకేవైసీని చేసుకునేందుకు వినియోగదారులు క్యూకట్టారు. అయితే శనివారం స్వాతంత్య దినోత్సవం, ఆదివారం సెలవులు కావడంతో ప్రజలు సందేహంలో ఉన్నారు. ఏజెన్సీల నిర్వాహకులను వివరణ కోరగా.. శని, ఆదివారం వర్కింగ్ డేగా ఉందని తెలుస్తోందని, పై నుంచి తేదీని పెంచితే సెలవు ఉంటుందని తెలుపుతున్నారు. త్వరితగతిన ఏజెన్సీల వద్దకు వెళ్లి ఈకేవైసీ చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

మొదటిపేజీ తరువాయి..

తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. శనివారం అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. మీ భూముల్లో పైప్‌లైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యధావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు

మొదటిపేజీ తరువాయి..

తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు పూర్తి చేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,2 విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలంగాణ ఒత్తిడి వల్లే



కేంద్రం జనగణనలో కులగణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21 నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్ తెలిపారు. నియోజకర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా ఃఉఖాఅని ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది. 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం. విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాం. వందకు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మించే లక్ష్యంతో ఉన్నాం. ప్రభుత్వ స్కూళ్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం. అక్రమాలు జరగకుండా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని అన్నారు.


మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించాం. త్వరలో జరిగే ఖేల్ ఇండియా పోటీలకు హైదరాబాద్ అతిథ్యం ఇస్తుంది. టీఎస్ ఐపాస్ ద్వారా రూ.1.95లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మరో 78వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రఖ్యాత సంస్థలు హైదరాబాద్ జీసీసీలు ఏర్పాటు చేస్తున్నాయి. నగరంలో ఇప్పటికే 355కు పైగా జీసీసీలు పనిచేస్తున్నాయి. అమెజాన్ సంస్థ రాష్ట్రంలో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉక్కు సంకల్పంతో ఉన్నాం. మహిళలను ఆర్టీసీ అ÷-దదె బస్సులకు యజమానులుగా చేశాం. 15 లక్షలకు పైగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశాం. రెండో విడత కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇవాళే ప్రారంభించుకుంటున్నాం. వృద్ధ తల్లిదండ్రుల కోసం చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం వివరించారు.

ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం అత్యంత కీలక బాధ్యతగా తీసుకుందని, ఇప్పటి వరకు 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రూప్1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, మెగా డీఎస్సీ నియామకాలను విజయవంతంగా నిర్వహించి నియామక పత్రాలు అందించామని తెలిపారు. యువతకు నైపుణ్యం, ఉద్యోగాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని వివరించారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ అకాడమీ, యంగ్ ఇండియా డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్లింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే తెలంగాణ వేదికగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ 2026 నిర్వహించ బోతున్నామని చెప్పారు. గోల్కొండకోటలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన సిఎం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైద్యరంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, నిమ్స్‌లో 2,000 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణంతో పాటు వరంగల్, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తున్నామని తెలిపారు. కొత్తగా 8 మెడికల్ కళాశాలలు, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే తొలి కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్ సెంటర్ నిర్వహణ ఇందుకు నిదర్శనమని, ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5.18 లక్షల మందికి రూ.2,526 కోట్ల సాయం అందించామని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులకు సరికొత్త సాంకేతికత, వనరులను అందిస్తున్నామని సీఎం చెప్పారు. సైబర్ నేరాలు, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు డ్రగ్స్ కంట్రోల్, సైబర్, ఆహార కల్తీ నియంత్రణ లను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని తెలిపారు. ఓఆర్‌ఆర్‌పై ప్రమాదాలు తగ్గించేందుకు హైవే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సెంటర్లు, మహిళల భద్రతకు షీ టీమ్స్, పిల్లల అనుకూల న్యాయస్థానాల ఏర్పాటులో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల శ్రద్ధతో నిర్ణయాలు తీసుకుంటున్నా మని, పీఆర్‌సీ, పెన్షన్లు, ఎంఎ÷-లాయీస్ హెల్త్ స్కీమ్ వంటివి అమలు చేస్తున్నామని తెలిపారు. 36 సచివాలయ శాఖల్లో 100 శాతం ఈ-ఆఫీస్ అమలు చేశామని, ఈ నెల 17వ తేదీ నుండి అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో 'ప్రజావాణి' ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, చెరువుల పరిరక్షణకు 'హైడ్రా' ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నామని సీఎం వివరించారు. పారిశ్రామికంగా టి-ఐడియా ద్వారా రూ.1.29 లక్షల కోట్ల పెట్టుబడులు, తెలంగాణ గ్లోబల్ ఏఐ సమ్మిట్ ద్వారా రూ.5.75 లక్షల కోట్ల ఒప్పందాలు సాధించామని, 2025-26లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయని వెల్లడించారు. తొలి సమగ్ర టూరిజం పాలసీ 2025 తీసుకువచ్చామని, సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్-2047' దిశగా అడుగులు వేస్తున్నామని, అందరి సహకారంతో రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని సీఎం ప్రసంగాన్ని ముగించారు.

# రేషన్ కార్డు ఆత్మగౌరవ ప్రతీక

మొదటిపేజీ తరువాయి..

నాయకుడు జగ్గారెడ్డి పర్యవేక్షణలో స్వాతంత్య్ర దినోత్సవం రోజున వేలాదిమంది మహిళల సమక్షంలో ఈ సభ నిర్వహించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకునే తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలైన బీఆర్‌ఎస్, బీజేపీలు వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలు ఒకే నాణెలినికి బొమ్మ, బొరుసు లాంటివని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఏనాడైనా పేద ప్రజల ఆకలి తీర్చాలని ఆ పార్టీలు ఆలోచించలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో దాదాపు 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన బియ్యం దొడ్డుగా ఉండి, మనుషులు తినలేక బర్లకు దాణాగా వేసే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తాము ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేద కుటుంబానికి కడుపు నింపుతోందని వివరించారు. తెలంగాణలో 1.06 కోట్ల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో వీటిని రూపొందించినట్లు పేర్కొన్నారు. దేశంలో సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేదలకు రూ.14,800 కోట్లతో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాకే ఇవ్వడం ప్రారంభించాం. రేషన్ విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. గతంలో ఇచ్చిన దొడ్డు



బియ్యాన్ని ఎవరూ తినేవారు కాదు.. పైగా పక్కదారి పట్టేవి. పేదల ఆకలి తీర్చేదే ఈ స్మార్ట్ రేషన్ కార్డు. అసలు రేషన్ షాపులు తెచ్చిందే కాంగ్రెస్. పేదలకు కూడు, గూడు, గుడ్డ ఉండాలని ఇందిరమ్మ ఆలోచన చేశారు. వారికి సంక్షేమం అందించడం మా బాధ్యత. రేషన్ కార్డు అనేది పేదల ఆత్మగౌరవం. వారికి ప్రతినెలా 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నాం. దీని వల్లే మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గాయన్నారు. ల్గ÷తులకు ఎవరేం చేశారో అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?. పదేళ్లలో మీరేం చేశారో.. రెండున్నరేళ్లలో మేమేం చేశామో చర్చిద్దాం అని సవాల్ చేశారు. అతి తక్కువ అప్పుల్లో తెలంగాణ రైతులు ఉన్నారని కేంద్రం చెబుతోంది. కేంద్రం చెప్పేది బీజేపీ నేతలకు కనిపించడం లేదా అని అన్నారు. రైతులు పండించిన వడ్లకు రూ.90 వేల కోట్లు బదిలీ చేశాం. ఉచిత విద్యుత్ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పాలకులు బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు నొక్కారు. గతంలో పాలపిట్ట చీరలు ఇచ్చాం.. ఈసారి చిలకపచ్చ చీరలు ఇస్తాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు కోసం రూ.11 వేల కోట్లు ఖర్చు చేశాం. ఆనాడు డబుల్ బెడ్‌రూమ్ అంటూ డబ్బా కొట్టారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు రాలేదు కానీ వారికి మాత్రం ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. మేము 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నాం. తెలంగాణలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరేలేదు. కొత్తగా 2.5 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేశాం. అర్హులైన చేనేత, గీత కార్మికులందరికీ పెన్షన్లు ఇస్తాం అని సిఎం అన్నారు. పదేళ్లపాటు మహిళలకు మంత్రి పదవి ఇవ్వని వారు నేడు మహిళల గురించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ ఇంట్లో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదు. త్వరలోనే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. అగ్గిపెట్టె రావు, అఘోరా రావులు వస్తారు.. జాగ్రత్త. వీళ్లకు అగ్గిపెట్టెలు దొరకవు కానీ అమాయక యువతను మాత్రం బలిచేశారు. శవాలపై పెట్టుబడులు పెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారు. మాట ఇస్తే మట్టిలో కలిసే వరకు నిలబడి ఉంటామని రేవంత్ అన్నారు.. ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం. దుర్మార్గులు, దుష్టులు మాయమాటలతో వస్తారు. యువత అప్రమత్తంగా ఉండాలి. మాయమాటలను నమ్మొద్దు. బీఆర్‌ఎస్ వాళ్లు చేసిన అప్పులకు రూ.75 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్నాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..

ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జాతీయ గీతం 'జన గణ మన'తో పాటు వందేమాతరానికి ప్రభుత్వం సమాన హోదా కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం.. 'వందేమాతరం'ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు.స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ సెర్చ్ ఇంజిన్ సంస్థ గూగుల్ ప్రత్యేక డూడుల్‌ను రూపొందించింది. ఇది భారతీయ వస్త్ర కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, వైవిధ్యాన్ని చాటిచెబుతోంది. 22 విభిన్న ప్రాంతీయ వస్త్ర సంప్రదాయాలను తెలియజేసే డిజైన్‌లు అందులో కనిపిస్తున్నాయి. చేతితో నేసిన ఈ వస్త్రాల డూడుల్ దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు, రైతులు, బ్లాక్-ప్రింటర్ల సామూహిక శ్రమను ప్రతిబింబిస్తోంది. జెండా ఎగురవేయడానికి ముందు ప్రధాని మోదీ రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రకోట వద్ద గౌరవవందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలు ప్రారంభమైన సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. స్వాతంత్య్ర దినోత్సవం రోజున మోదీ జెండా ఎగురవేయడం ఇది 13వసారి కావడం విశేషం. జెండా ఎగురవేసిన అనంతరం ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ రోజు మనమంతా 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ప్రతి హృదయంలో 'వందేమాతరం' ధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది. కొత్త తీర్మానాలతో సరికొత్త ఉత్సాహంతో దేశం ముందుకు సాగుతోంది. గతంలో ఐదు బలహీన దేశాల జాబితాలో ఉన్న భారత్.. 12 ఏళ్ల తర్వాత ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా మారింది' అని మోదీ అన్నారు.

80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎరుపు రంగుతో కూడిన సాంప్రదాయ రాజస్థానీ 'బాంధనీ' తలపాగాను ధరించి ఆకట్టుకున్నారు. ఈ తలపాగాకు జతగా తెల్లటి కుర్తా, చాక్లెట్ గోధుమరంగు వెస్ట్‌కోట్ జాకెట్ ధరించారు. దేశభక్తిని చాటేలా జేబులో జాతీయ జెండా రంగులైన కాషాయం, తెలుపు, ఆకుపచ్చతో కూడిన 'పాకెట్ స్క్వేర్'ను ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. రాజస్థాన్, గుజరాత్‌లో బాంధనీ వస్త్ర కళకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చిన్న చిన్న వస్త్రాలను దారంతో కట్టి (టై-అండ్-డై) రంగులు అద్దే విధానంలో ఈ డిజైన్లు రూపొందుతాయి.

# నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 15, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో, రాజకీయ పార్టీ కార్యాలయాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేముల వీరేశం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాలాపన, గేయాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వ విప్ ఈ సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు. జిల్లా అధికారులు సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు.

వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎమ్మెల్యేలు కలిసి విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు.

అవార్డులు ఉత్తమ పనితీరుకు నిదర్శనమని, అవార్డులు లభించిన అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి, వారిని అభినందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శనను తిలకించి, స్టాళ్లను వీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోలీస్ పరేడ్ అందరిని ఆకట్టుకుంది. జిల్లా మహిళా సంఘాలకు మంజూరైనటువంటి 50 కోట్ల రూపాయల విలువైన చెక్కులను వారికి అందజేశారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఏఎస్పి సాయి కిరణ్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్లో అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు :** నిర్మల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతాలపన, జాతీయ గేయాలపన చేశారు. అంతకుముందు కలెక్టర్ కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో :** నిర్మల్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులతో కలిసి జాతీయ గీతాలపన చేశారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ మిఠాయిలు, బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కలెక్టర్ క్యాంపు కార్యాలయ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నిర్మల్ బీజేపీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేఎల్పీ నేత, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా బీజేపీ నాయకులు, బీజేవైఎమ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఉట్నూర్ క్యాంప్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించిన ఖానాపూర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొజ్జో పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** ఏం భయ్యా స్వతంత్ర దినోత్సవం సంద ర్భంగా ఖానాపూర్ శాసనసభ్యులు ఖానాపూర్ ఉట్నూర్‌లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు అందజేశారు స్వాతంత్ర వచ్చి నప్పటి నుండి దేశం అబివృద్ధి చెందుతూనే ఉంది అని, మొదటిగా దేశంలో అనేక అభివృద్ధి, ఎన్నో అద్భుత కట్టడాలకు పునాది వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ పాలనలో దేశంలో చాలా మార్పు జరిగింది అని ఎమ్మెల్యే అన్నారు.

## ఖానాపూర్‌లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

– పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు



**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సంద ర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో వేడుకలు ఘనంగా శనివారం జరిగాయి ఈ సందర్భంగా ఖానాపూర్ తాసిల్ కార్యాలయంలో సుజాత రెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాథోడ్ రాధా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ భూషణ్ ఆత్మ కమిటీ కార్యాలయంలో చైర్మన్ తోట సత్యం పిఎసిఎస్ కార్యాలయాల్లో సత్యం రెడ్డి అమంద శ్రీనివాస్ ఐసిడిఎస్ లో సిడిపిఓ నాగమణి అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్డిఓ శివకుమార్ పోలీస్ స్టేషన్లో సీఐ కటకం సత్యనారాయణ మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ అంకం మౌనిక విద్య వనరుల కార్యాలయంలో ఎంఈఓ సంధ్యారాణి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్డెంట్ డాక్టర్ స్వర్ణ రెడ్డి పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి శాఖలతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలతో పాటు స్థానిక ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు పడాల లక్ష్మీనారాయణ జెండాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో క్రీడా పోటీలతో పాటు పాటలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## విద్యార్థులకు కాంప కోల వారి గ్లూకో లెమన్ ఎనర్జీ డ్రింక్ పంపిణీ



**జన్నారం,ఆగస్ట్ 15(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని అక్కపెల్లిగూడ ఎంపీపీఎస్ పాఠశాలలో శ్రీ రాజరాజేశ్వర ఏజెన్సీస్ జన్నారం ఆధ్వర్యంలో కాంప కోల వారి గ్లూకో లెమన్ ఎనర్జీ డ్రింక్ ను పంపిణీ చేశారు. 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆ పాఠశాల విద్యార్థులకు శనివారం రోజున డిస్ట్రిబ్యూటర్ గూడ కిరణ్ ౘ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఐదు వేల రూపాయల విలువ గల ఎనర్జీ డ్రింక్ ను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు షెట్టి రాజశేఖర్, అంకం కరుణ, అజ్మీరా రమేష్, కొంతం మంజుల, తరాల సుదీప, రాజశేఖర్, శ్రీలత, లలిత, నజీయా, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఐటీడీఏలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్




– ఐటీడీఏ పీవో మంద మకరంద్
– పలువురికి అవార్డుల వితరణ

**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** స్వాతంత్ర దినోత్సవ సంద ర్భంగా పుట్లూరు కేంద్రంగా ఐటిడిఏ కార్యాలయంలో పిఓ మంద మక రందతో కలిసి ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం,గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల విద్యార్థులు చేసిన సంస్కృతిక నృత్యాలను తిలకించారు,వివిధ శాఖల ఉద్యోగులకు అప్రిసియేషన్ సర్టిఫికెట్స్ పీవోతో కలిసి ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ. విద్యార్థుల చదువుతో పాటు క్రీడల్లో కల్చరల్ యాక్టివిటీస్ లో చురుగ్గా ఉండాలని, ఐటిడిఎ పీవో ఈ ప్రాంత అభివృద్ధికి నూతన ఆలోచన విధానంతో ముందుకు వెళ్తున్నారు అని,వారికి నా సహకారం ఎప్పుడూ ఉంటుంది అని పీవో సప్తగిరి అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఆదివాసీల మాతృ భాష కాపాడాలని ఉద్దేశంతో ఏ ఐ ద్వారా ట్రాన్స్లేషన్ చేస్తూ నేటి యువతకు గోండు,కొలం, కోయి భాషలకు ప్రత్యేక చేసి భవిష్యత్ తరాలకు సంస్కృతి, సంప్రదాయాలను ఎప్పటికీ గుర్తు ఉండిపోయేలా ప్రోత్సహిస్తున్నారు అని. విద్య,వైద్యం, వ్యవసాయం పట్ల ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రత్యేక చొరవతో నాణ్యమైన సదుపాయాలు కల్పిస్తున్నాం అని,ఇటీవలే విద్యార్థుల కోసం కేబీ కాంప్లెక్స్ లో లైబ్రరీ ఏర్పాటుకు మంత్రి గారితో కలిసి భూమి పూజ చేశాం,నూతన ఐటీడీఏ భవనం మంజూరు అయిందని వచ్చే సంవత్సరం స్వాతంత్ర వేడుకలు కొత్త భవనంలో నిర్వహించేలా త్వరితగతిన పనులు ప్రారంభించి,పూర్తి చేసేందుకు అధికార అధికారులు,ప్రభుత్వంకృషి చేస్తుంది అన్నారు.రిమోట్ ఏరియాలో కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు లేని చోట వెంటనే నియమించాలని,ఇంటర్నల్ ప్రాంతాల్లో వైద్యం అందించుటకు ఐటీడీఏ ద్వారా బైక్ అంబులెన్స్ లు ఏర్పాటు చెయ్యాలని పీవో కి సూచించారు.నేను చదువుకునే రోజుల్లో ఇక్కడ ఉన్న విద్యార్థుల తరహాలోనే ముందు కూర్చొని వేదిక పైన ఉన్న పెద్దలను చూసే వాడిని అని,ఈ ప్రాంత ప్రజలు అహర్నిశలు కష్టం,ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లడం తో ఈరోజు మీ ముందు వేదిక పైన ఉన్నామని.నేటి విద్యార్థులు ఒక లక్ష్యంతో కష్టపడి చదువుకొని ఎదగాలని పీవో లా ఐఏఎస్ లు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల నుండి పెద్ద వేదికల పైన కూర్చుని ఈ ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని మనసారా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే బొజ్జు ఆకాంక్షించారు ఆదిలాబాద్ జిల్లా లో ఐటీడీఏ ప్రాంతం లో పని చేసిన ఐఎఎస్ అధికారులు ఉన్నత స్థాయిలో ఉన్నారని,ఆదివాసీ పేద ప్రజలకు వారు సేవ చేయడంతోనే దేవుడి ఆశీర్వాదంతో ఉన్నత పదవుల్లో ఉన్నారని,పీవో మంచి స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో మంద మకరందు, అధికారులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి - మేకపోతుల రమణ





**జన్నారం,ఆగస్ట్15(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కల్లు గీతా కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ డిమాండ్ చేశారు. గీతన్నల చైతన్య యాత్రలో భాగంగా శనివారం జన్నారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గీత కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రభుత్వ జీవో ప్రకారం 50 సంవత్సరాలు పైబడిన గీత కార్మికులు అందరికీ రూ.4000 పెన్షన్ ఇవ్వడమే కాకుండా ప్రమాదానికి గురైన గీతా కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరారు. ఇప్పటికీ ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న రూ. 20 కోట్ల ఎక్స్గ్రేషియా డబ్బులను బాధితులకు అందజేయాలని డిమాండ్ చేశారు. నీరాకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన రూ. 25 కోట్లు, గీతా కార్మికుల సంక్షేమానికి కేటాయించిన రూ.67 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈనెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ట్యాంక్ బ్యాండ్ పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించి సర్వాయిపేట, తాటికొండ ఫిలాసపురం కిలాషా పురం కోటలను ప్రభుత్వం పర్యాటక ప్రాంతాలుగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమం ముందు కవ్వాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జన్నారం మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు, జిల్లా అధ్యక్షులు కాసారపు లచ్చా గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలస్వామి శ్రీనివాస్ గౌడ్, జన్నారం మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పోడేటి రవి గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు కాసారపు పోచా గౌడ్, పరకాల తిరుపతి గౌడ్, మల్లేష్ గౌడ్, బాల గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి కొండగోర్ల లింగన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కనికారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవం సంధర్బంగా లంబాడితశీడా డి టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణంగా ఝుండా ఆవిష్కరణ




**కాసిపేట, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** కాసిపేట మండలం లంబాడి తండా– డి స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయశీ నందు మా జీ సర్పంచ్, సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధానా కార్యదర్శి శ్రీ అజ్మీరా తిరుపతి అద్వర్యంలో 80 స్వతంత్ర దినోత్సవ వేడు కలాను అత్యంత వైభవశీగా నిర్వాహించారు. ఈ సందర్బంగా మువ్వన్నెల జాతీయ ఝుండాను అవిష్కారించి సలామ్ చెసారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అజ్మీరా తిరుపతి గారు మట్లాడు తూ ... స్వతంత్రశీ కోసం పోరాడిన మహానీయుల త్యాగలు చిరస్మరనీయమణి వారి ఆసాయా సాదన కు ప్రతి ఒక్కరు కృషి చేయలని పిలుపునిచారు..దేశం సస్య శ్యామలం గా ఉంటు, తెలంగాణ రాష్ట్రం పురోగతి,మనగ్రామ అభివృద్ధి దిశ గా అందరు ఐక్యంగా ముంధడుగు వెయ్యలాని కోరారు... ఈ సందర్బంగా గ్రామ ప్రజాలందరికి 80 వ స్వతంత్ర దినోత్సవ శుభకాంక్షలు తెలియజేసారు.

## అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కొమురం భీం జిల్లా బ్యూరో ప్రతినిధి (వాంకిడి), ఆగస్టు 15 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు వాంకిడి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు వివిధ శాఖల కార్యాలయాలు గ్రామపంచాయతీలు ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

వాంకిడి మండల కేంద్రంలోని సహకార సంఘం సొసైటీ తహసీల్దార్ కార్యాలయం వ్యవసాయ శాఖ కార్యాలయం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తదితర ప్రాంతాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు

సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, దేశ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. వేడుకల్లో అధికారులు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఉద్యోగులు ఉపాధ్యాయులు విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పలు గ్రామాల్లోనూ గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జన్నారం, ఆగస్ట్ 15 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని 29 గ్రామపంచాయతీలలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో శనివారం రోజున 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బక్కయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్,పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ గుర్రపు ఉదయ్ కిరణ్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్డివో రామ్మోహన్,పాక్స్ కార్యాలయంలో ఛైర్మెన్ అల్లం రవి,అగ్నిమాపక కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్,ఆర్యవైశ్య భవనంలో అధ్యక్షుడు జక్కు భూమేష్, ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్, వర్తక సంఘ భవనంలో అధ్యక్షుడు వొజ్జల వామన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు నందు నాయక్,బీజేపీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మధుసూదన్ రావు,బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుర్రం రాజారామ్ రెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం

## - వనపర్తిలో పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):
వనపర్తి పట్టణంలో శనివారం పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ రుచులు' హోటల్‌ను ఆయన ప్రారంభించారు. అభివృద్ధి చెందుతున్న వనపర్తిలో ఇటువంటి హోటళ్ల ఏర్పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. హోటల్ నిర్వాహకుడు సర్వేశ్వర్‌రెడ్డిని అభినందిస్తూ.. అన్నదానం అన్నింటికంటే గొప్పదని, వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు. ఎమ్మెల్యేపై రచించిన పాట ఆవిష్కరణ





అనంతరం మర్రికుంటలోని మీసాల రామన్నకు చెందిన అక్షయ రికార్డింగ్ స్టూడియోలో నాగేంద్రసాగర్ రచించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై పాటను ఆయన ఆవిష్కరించారు. తనపై అభిమానంతో పాటను రచించిన నాగేంద్రసాగర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. మాజీ మున్సిపల్ చైర్మన్‌కు పరామర్శ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేశ్‌ను ఎమ్మెల్యే ఆయన నివాసంలో పరామర్శించారు. మహేశ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో పుర చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్రం

## -పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు బిక్షపతి

## - ముఖ్యఅతిథిగా హాజరైన పోకల మనోహర్

నాగర్ కర్నూల్ ఆగస్ట్ 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)
మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని అచ్చంపేట పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు బిక్షపతి స్పష్టం చేశారు. అచ్చ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోకల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కార్యవర్గ సభ్యులు, సభ్యులు, పట్టణ పుర



ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశభక్తి, ఐక్యత, సమాజ సేవా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, క్లబ్ మాజీ అధ్యక్షులు పోకల మనోహర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, క్లబ్ మాజీ అధ్యక్షులు వెన్ను శ్రీనివాసులు, క్లబ్ ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కానోజు మనోహర్ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరాం, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర, కార్యవర్గ సభ్యులు, క్లబ్ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మల్దకల్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి):
ప్రభుత్వ జూనియర్ కళాశాల,మల్దకల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ




పతాకాన్ని ఆవిష్కరించి,జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత,విద్యార్థుల బాధ్యతలపై ప్రసంగించారు.విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు గౌడ్, నరసింహులు,భాగ్యలక్ష్మి,మాధురి,రాఘవేంద్ర,శ్రీకాంత్,సుధాకర్,శీను,హనుమంతు, రంగస్వామి,ఇఫ్తికర్ తదితరులు పాల్గొన్నారు.దేశభక్తి,జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.అనంతరం పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసి కార్యక్రమాన్ని ముగించారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గద్వాల (ప్రజా జ్యోతి),ఆగస్టు 15:
గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,గద్వాల బీఆర్ఎస్ పార్టీ



నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించి,జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు,తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్,కౌన్సిలర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన:ఏపీ జితేందర్ రెడ్డి

- జోగుళాంబ గద్వాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- గూడెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం 15 టీఎంసీలకు పెంపు-క్యాబినెట్ ఆమోదం

గద్వాల (ప్రజా జ్యోతి), ఆగస్టు 15:
అభివృద్ధి,సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా సుపరిపాలన అందిస్తూ జోగుళాంబ గద్వాల జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి,ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.80వ,స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గద్వాల పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గద్వాల,అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,విజయుడు,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎస్పీ శ్రీనివాసరావు,రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత,వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప తదితరులతో కలిసి దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం,వందేమాతరం,జాతీయ గీతాలను ఆలపించారు.ప్రత్యేకంగా అలంకరించిన ఓపెన్‌టాప్ జీపులో పరేడ్‌ను పరిశీలిస్తూ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

### ఆరు గ్యారంటీల అమలుకు కృషి

ప్రజా పాలనలో భాగంగా జిల్లాలో పరిశుభ్రత,ఆరోగ్యం,రహదారి భద్రత,సంక్షేమ పథకాల అమలు,పిల్లల భద్రత,నో డ్రగ్స్ ప్రచారం,రైతు సంక్షేమం,విద్య,ఉపాధి,యువత, క్రీడలు,మహిళా శిశు సంక్షేమం,పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై కార్యక్రమాలు చేపట్టినట్లు జితేందర్ రెడ్డి తెలిపారు.ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 3.21 కోట్ల మంది మహిళలు ప్రయోజనం పొందగా,రూ.123.78 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 16,686 మందికి వైద్య సేవలు అందించి రూ.47.97 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.జిల్లాలో 58,113 మంది రైతులకు రూ.513.99 కోట్ల పంట రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు.రైతు భరోసా కింద 2026-27 వానాకాలం సీజన్‌లో 1,72,417 మంది రైతుల ఖాతాల్లో రూ.263 కోట్లు జమ చేసినట్లు తెలిపారు.యాసంగి సీజన్‌లో 75 కొనుగోలు కేంద్రాల ద్వారా 7,091 మంది రైతుల నుంచి 50,725 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.121.18 కోట్లు చెల్లించినట్లు వివరించారు.వ్యవసాయ శాఖ పనితీరులో జోగుళాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచిందన్నారు.

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

జిల్లాలో 1,90,671 రేషన్ కార్డుల పరిధిలో 6,76,293 మందికి మూడు నెలలకు సరిపడా 12,721 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ



చేసినట్లు తెలిపారు.ఆగస్టు 15 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టనున్నట్లు చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాలో 6,795 ఇళ్లు మంజూరు కాగా,ఇప్పటివరకు 649 ఇళ్లు పూర్తయ్యాయని,388 ఇళ్లలో గృహప్రవేశాలు జరిగాయని తెలిపారు.మరో 5,420 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు.రూ.500కే వంటగ్యాస్ పథకం ద్వారా 95,752 మందికి రూ.19.37 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు.గృహజ్యోతి పథకం కింద 88,190 కుటుంబాలకు 21,23,838 జీరో బిల్లుల ద్వారా రూ.57.09 కోట్ల సబ్సిడీ అందించినట్లు పేర్కొన్నారు.చేయూత పింఛన్ పథకం కింద 66,548 మంది లబ్దిదారులకు నెలకు రూ.16.23 కోట్ల విలువైన పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కొత్త పింఛన్ల కోసం ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు.స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### గూడెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం 15 టీఎంసీలకు పెంపు

నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని గూడెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.19 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచేందుకు ఈ నెల 14న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆమోదం లభించిందని జితేందర్ రెడ్డి తెలిపారు.గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.3 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచుతూ రూ.1,781 కోట్లతో రీ-డిజైన్ చేయడానికి క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. జిల్లాలో రూ.376.25 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభించినట్లు తెలిపారు.ఎర్రవల్లి మండల కేంద్రంలో రూ.155 కోట్లతో,గట్టు మండలం రాయపురం వద్ద రూ.48 కోట్లతో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు వివరించారు.జిల్లా వ్యాప్తంగా హామ్ రోడ్ల నిర్మాణానికి రూ.339.39 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.గద్వాల మెడికల్ కళాశాల అకాడమిక్ బ్లాక్,వసతిగృహాల



నిర్మాణానికి రూ.128 కోట్లు, నర్సింగ్ కళాశాల భవనాలకు రూ.34.20 కోట్లు,క్రిటికల్ కేర్ యూనిట్‌కు రూ.23.75 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.జిల్లాలో కొత్త ఆర్డీవో,సబ్‌రిజిస్ట్రార్,తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

### విద్య,పరిపాలనకు ప్రాధాన్యం

జిల్లాలో ఓటర్ల ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ 87.31 శాతం పూర్తైందని,ఉమ్మడి జిల్లాలో జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్ఐఆర్‌లో మొదటి స్థానంలో ఉందని పేర్కొన్నారు.జనాభా గణన-2027లో భాగంగా ఇళ్ల గణనను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని,ప్రభుత్వ పాఠశాలల్లో అదనంగా 120 మంది విద్యా వాలంటీర్లను నియమించినట్లు చెప్పారు.జిల్లాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో పాటు రెండు నియోజకవర్గాలకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ మంజూరయ్యాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా, రెవెన్యూ డివిజన్ స్థాయితో పాటు మండల స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ నడిగడ్డ ప్రాంత సమగ్ర అభివృద్ధికి



ప్రభుత్వం కట్టుబడి ఉందని,తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యంతో ముందుకు సాగుతుందని జితేందర్ రెడ్డి అన్నారు.

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతరం వివిధ విద్యాసంస్థల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.విద్యార్థులను అతిథులు అభినందించి బహుమతులు అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. 617 మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన రూ.69 కోట్ల విలువైన చెక్కును సంఘాల ప్రతినిధులకు అందించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన సంక్షేమ,అభివృద్ధి



పథకాల స్టాళ్లను అతిథులు సందర్శించి నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి,తెలంగాణ రాష్ట్ర గొర్రెలు,బర్రెల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ సరిత తిరుపతయ్య,అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రజలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

గద్వాల ఆగస్టు 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు



తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.80వ,స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐడీఓసీ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి,మహాత్మా గాంధీ,డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా అభివృద్ధిలో భాగస్వాములవుతున్న అధికారులు,సిబ్బంది, ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుని జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహాత్మా గాంధీ,జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ తదితర మహనీయుల త్యాగాలు,పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు.దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు.జోగులాంబ గద్వాల జిల్లాకు ఉన్న వెనుకబడిన జిల్లా అనే గుర్తింపును రూపుమాపి,పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.వచ్చే ఏడాది ఆగస్టు 15 నాటికి జిల్లా అనేక రంగాల్లో రాష్ట్రంలోనే ముందంజలో ఉండేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో కృషి చేస్తామని



తెలిపారు.అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కుటుంబ సభ్యులు ,క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్,కలెక్టరేట్ ఏవో మంజుల,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం: డిసిసి చీఫ్ శివసేన

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):
స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా






ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్ తదితర మహనీయులు దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకోవాలన్నారు. ఎంతోమంది సమరయోధులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వేచ్ఛను సాధించారని పేర్కొన్నారు. సమరయోధుల ఆశయాలను నేటితరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, సామాజిక న్యాయాన్ని కాపాడుతూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయడమే వారికి అందించే నిజమైన నివాళి అని శివసేన రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు తైలం శంకర్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్లు, నాయకులు పగడాల శ్రీనివాస్, కోళ్ల వెంకటేష్, చీర్ల జనార్ధన్, ధనలక్ష్మి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకిరాములు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,
పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

## - స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు మరింత మెరుగైన సేవలు

## - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి): ]
పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమంలో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టడం సంతోషకరమన్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి కార్యక్రమం ప్రారంభం కాగా, వనపర్తిలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి పేదలకు అండగా నిలిచిందన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 1,83,013 స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, ఇందులో అర్హులైన కుటుంబాలకు కొత్తగా 26,465 రేషన్ కార్డులు అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలకు సంబంధించిన సన్నబియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్నామని, పేద కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

### రైతులు, పేదలకు అండగా..

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని మేఘారెడ్డి తెలిపారు. రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేయడంతో పాటు రైతు భరోసా అందిస్తున్నామన్నారు. వనపర్తి నియోజకవర్గంలో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి గుడిసెలు లేని వనపర్తిని నిర్మించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి విడతలో నియోజకవర్గానికి 3,500, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు అందించి వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా మహిళలకు ఆదాయ మార్గాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

### రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు

వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ఇప్పటికే సుమారు రూ.2 వేల కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని మేఘారెడ్డి తెలిపారు. వనపర్తి పట్టణంతో పాటు పెబ్బేరు మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. వనపర్తిలో సుమారు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఐటీ టవర్, ఇందిరా మహిళా శక్తి భవనం వంటి కీలక ప్రాజెక్టులు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చదివిన పాఠశాల, కళాశాల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్లతో పనులు చేపడుతున్నామని, వనపర్తిలో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమం, విద్య, వైద్యం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి అన్ని రంగాల్లో వనపర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డులు అందుకోనున్న 1.14 కోట్ల మంది లబ్దిదారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వినోద్‌కుమార్, పౌరసరఫరాల డీఎం ఆంజనేయులు, వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్, పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్, ఆర్డీవో, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో ధనుంజయ్‌కు ఘన నివాళి



**హసన్‌పర్తి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :** హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ.మహేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు సిబ్బంది, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అందిస్తున్న సేవలను గుర్తుచేశారు.

**కానిస్టేబుల్ ధనుంజయ్‌కు నివాళి :** జెండా ఆవిష్కరణ అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ ధనుంజయ్‌కు సిబ్బంది ఘన నివాళులర్పించారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన ధనుంజయ్ మృతి పోలీసు శాఖకు తీరని లోటని ఇన్‌స్పెక్టర్ మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సిబ్బంది రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ధనుంజయ్ కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు దేవేందర్, రవి, సుజిత్, ఎఎస్సై లు , కానిస్టేబుళ్లు, హోంగాడ్స్ , ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్



**ములుగు, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా దేవగిరి పట్నంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర శ్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా శనివారం అందుకున్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన తీరు అలాగే పాఠశాలలో పదవ తరగతిలో అనేక సంఖ్యలో విద్యార్థులు అత్యధిక మార్కులు పొందడమే కాకుండా జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరచి 100 శాతం ఫలితాలు సాధించారు. ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీత శ్రీలతను మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఉత్తమ అవార్డు పొందిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, శ్రీలతను మైనారిటీ అధికారులు, మైనారిటీ ప్రముఖులు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ.. తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందని పాఠశాల అభివృద్ధికి మరింత ఉత్సాహంతో అంకితభావంతో సేవలందిస్తాను అని అన్నారు.

## ఘనంగా రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్ జన్మదిన వేడుకలు



**రాయపర్తి ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ.కార్యాలయంలో శనివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అనుచరుడు రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మునవాత్ నర్సింహా నాయక్' జన్మదినం సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినరాయపర్తి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, బందెల బాలరాజు మండల పార్టీ మాజీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు గారే నర్సయ్య మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పనికర మల్లయ్య, చందు మల్లేష్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, కుంట రాంబాబు, ఎండీ అక్బర్, చిన్నల ఉప్పలయ్య, చిలువేరు సాయి గౌడ్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, పెద్దగోని జీవన్, ఎనగందుల యాదగిరి, పెద్దగోళ్ళ రాజు, మైస వెంకటేశం, ఉబ్బని మధు, ఉబ్బని కిషోర్, గారే నరేష్, నేతవత్ శ్రీధర్, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయపర్తి ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగ రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు,ఈ వేడుకలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సంఘ గ్రామంలో అమరవీరులను స్మరిస్తూ నివాళులు అర్పించారు,దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచ చరిత్రలోనే మొదటిసరిగా అహింసని ఆయుధశీగా మలచి చేసిన మహాసంగ్రహం మన స్వాతంత్ర్య పోరాటం అని అన్నారు,ఈ శుభసందర్భంగా నవ భారత నిర్మాణం కోసం ప్రతి పౌరుడు కర్తవ్య నిష్టతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో.. బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్,రాయపర్తి టౌన్ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి,ఉప సర్పంచ్ మచ్చ రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల శాశ్వత కమిటీ కమిటీల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**రాయపర్తి ఆగస్టు 15 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తొలి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్వత విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్వత విగ్రహాల కమిటీ అధ్యక్షుడు దళిత రత్న అయిత మల్లేష్ జాతీయ మూడు రంగుల జెండా మువ్వెనల పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, ప్యాక్స్ డైరెక్టర్ కుంట రమేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ ,మెప్మా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సోడెపు శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు ఐత శ్రీనివాస్,చెడుపాక నాగేష్, చందు మల్లయ్య, ఐత వెంకన్న, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### డిస్నీల్యాండ్'లో అట్టహాసంగా

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**దామెర, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** దామెర మండలం ఒగ్లాపూర్‌లోని డిస్నీల్యాండ్ హై స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు దయ్యాల సదయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. పతాకావిష్కరణకు ముందుగా సుమారు 800 మంది విద్యార్థినీ విద్యార్థులు దామెర క్రాస్‌రోడ్ నుంచి క్రమశిక్షణతో భారీ ర్యాలీగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన క్రమబద్ధమైన మార్చ్‌ఫాస్ట్ పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థుల క్రమశిక్షణను ప్రముఖులు అభినందించారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్, కరాటే విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థుల దేశభక్తి ప్రసంగాలు, దేశభక్తి గేయాలు, నృత్య ప్రదర్శనలు ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పాయి.

ఈ కార్యక్రమానికి ఒగ్లాపూర్ గ్రామ సర్పంచ్ కేతిపల్లి శ్రీధర్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచిస్తూ పలు విలువైన సలహాలు, సూచనలు అందించారు. సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎం.ఈ.ఓ. బాలుగు గట్టయ్య హాజరై స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల వ్యవస్థాపకులు దయ్యాల మల్లయ్య, బాలుగు లక్ష్మీనివాసం, కరస్పాండెంట్ బి. శోభారాణి, డైరెక్టర్లు డి.రాకేష్ భాను, దినేష్ చందర్, డాక్టర్ బి. పవన్, డి.భానుచందర్, కావ్య శ్రీ, మీన తో పాటు యాంసాని శ్రీనివాస్, కే. వెంకట్, ఇంద్రా రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థుల దేశభక్తి, క్రమశిక్షణ, సాంస్కృతిక ప్రదర్శనలతో డిస్నీల్యాండ్ పాఠశాల ప్రాంగణం త్రివర్ణ పతాక స్ఫూర్తితో సందడిగా మారింది.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించాలి



**హసన్‌పర్తి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి లోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతారాం కర్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి హసన్‌పర్తి సీఐ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకుని బాగా చదివి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. క్రమశిక్షణతో మెలగుతూ చెడు అలవాట్లకు, ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని కోరారు. స్వచ్ఛమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు.66వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ.. సుమారు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. 2047 నాటికి వికసిత భారత లక్ష్యాన్ని సాధించడంలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశం తనకేమిచ్చిందనే ఆలోచన కాకుండా.. దేశానికి తానేమి చేస్తున్నాననే భావనతో ప్రతి ఒక్కరూ దేశ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయుడు గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### లహరి పాఠశాలలో అట్టహాసంగా

# 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**కరస్పాండెంట్ రవిచంద్ర**

**రాయపర్తి ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్లో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు కరస్పాండెంట్ టీ.రవిచందర్ స్వాతంత్ర దినోత్సవం గురించి కొన్ని ముఖ్యమైన విషయాలను మాట్లాడారు. అలాగే వివిధ విచిత్ర వేషధారణలలో వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆఫీస్ పాషా -నెహ్రూగా ,వర్షిత, రియాన్సిక, ఎన్ రాజేశ్వరిలు- భరతమాతగా, సహారా -ఝాన్సీ లక్ష్మీబాయిగా, మేఘన,తేజశ్రీ, శ్రణవి- రుద్రమదేవిగా, రాజేశ్వరి, యష్ణ వర్ధన, నిత్యశ్రీ, మను శ్రీ -తెలుగు తల్లిగా, వికిందర్- అల్లూరి సీతారామరాజుగా, రిత్విక్- గాంధీగా ,అమిత్ పాషా- అంబేద్కర్‌గా, రియాన్స్, శశివిక్, శ్రీకర్, రింశ- పోలీసులుగా, జోహాన్, అశ్విన్, వర్షిత్, అబూతలహ, కార్తీక్, సమీరా -ఆర్మీ పోలీసులుగా, సహన్య, హదియా, ఎం.మను శ్రీ, నక్షత్ర, నిష్మ -త్రివర్ణ పతాక వేషధారణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.ఉమారాణి ఉపాధ్యాయులు జ్యోతి, స్రవంతి, శ్వేత, స్వర్ణలత, రవళి పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య పోరాటంలో

# కాంగ్రెస్ పార్టీ పాత్ర చరిత్రలో చిరస్మరణీయం







**డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కాంగ్రెస్ పార్టీ పోషించిన పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీ, జవహర్ లాల్, నెహ్రూ తదితర మహా నేతల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అనేక ఉద్యమాలు దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### తరిగొప్పుల మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తరిగొప్పుల ఆగష్టు 15 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తరిగొప్పుల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీదేవి జాతీయ జెండాను ఎగు రవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీదేవి మాట్లాడుతూ దేశభక్తి, క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరిం చాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో పోలీసు సిబ్బంది, ప్రజలు, యువత పాల్గొన్నారు.

### బీజేపీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛా భారతం అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కేవలం స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వారి ఆశయాలను నేటి తరానికి అందించి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, నేడు దేశ సరిహద్దుల్లో ఎండ, వాన, మంచును సైతం లెక్క చేయకుండా ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడుతున్న భారత సైనికుల సేవలను ప్రతి భారతీయుడు గౌరవించాలని అన్నారు. జవాన్లు దేశ సరిహద్దుల్లో అప్రమత్తంగా కాపలా కాస్తున్నందువల్లే కోట్లాది మంది ప్రజలు దేశంలో ప్రశాంతంగా జీవించగలుగుతున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం మనకు స్వేచ్ఛను అందిస్తే, సైనికుల త్యాగం ఆ స్వేచ్ఛకు రక్షణగా నిలుస్తోందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం, జాతీయ ఐక్యతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, ఆత్మనిర్భరత దిశగా ముందుకు సాగుతున్న తరుణంలో, యువత దేశ సేవ, సామాజిక సేవ, దేశ నిర్మాణం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. "దేశమే ప్రథమం -- భారత్‌నే ప్రథమం" అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.

దేశం కోసం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని, దేశ రక్షణలో అహర్నిశలు సేవలందిస్తున్న సైనికుల దేశభక్తిని ఆదర్శంగా తీసుకుని బలమైన, సమర్థవంతమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, మాజీ జెడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి, రవ్వ శివప్రసాద్, కోశాధికారి జక్కుల మహేందర్, వంగాల బుచ్చిరెడ్డి, గంటా రాహుల్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామునూరి శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, జిట్ట మధు, కుక్కల సదానందం, మంద రమేష్, బయ్య సతీష్, గండి రాజు, బాషబోయిన రాజేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

### ఉత్తమ అవార్డు అందుకున్న వెంకటాపూర్ మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ వందన



**వెంకటాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన ఉద్యోగులకు,అధికారులు మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు తీసుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ వందన మంత్రి సీతక్క చేతులమీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వందనను కళాశాల సహఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేయ టంతోపాటు ఘనంగా సన్మానించారు.

## సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ములుగులో మిన్నంటిన దేశభక్తి..అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు
- చిన్నారుల ప్రదర్శనల్లో వెల్లివిరిసిన జాతీయ స్ఫూర్తి
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క










**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి,జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసేలా అట్ట హాసంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దనసరి అనసూయ సీతక్క త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపడుతు న్నామని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు.అనంతరం స్వాతంత్ర సమరయోధుల ను ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు,ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో, జడ్పీహెచ్ఎస్ ములుగు,పి ఎంశ్రీ టిజి మోడల్ స్కూల్ బండారుపల్లి,బ్రహ్మణి విద్యాలయం,టిజిఎస్ డబ్ల్యూఆర్ఎస్/జెసి (బాలికల)ములుగు,బాలసదనం చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి,జాతీయ సమైక్యతను చాటిచెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చిన్నారుల ప్రదర్శనలు ఆహూతులను అలరించడంతో పాటు ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించాయి. విద్యార్థులను మంత్రి,జిల్లా కలెక్టర్,ఉన్నత అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రదర్శన స్టాళ్లను మంత్రి సందర్శించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాచ్ కేకన్, డిఎఫ్ఓ వికాస్ మీనా,అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు,అదనప ఎస్పీ సదానందం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, ఆర్డీఓ కృష్ణవేణి, డిఆర్ఓ రవి కుమార్, ఆత్మ కమిటీ ములుగు డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతకు దక్కిన ప్రతిష్ఠాత్మక పురస్కారం

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐజీపీ, ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మహేందర్

తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):
80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ పథకాలలో భాగంగా పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు "సేవా పథకం" అవార్డుకు మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన గుండగాని మహేందర్(HC 953) ఎంపికయ్యారు. మహేందర్ ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహించి బదిలీపై వచ్చి ముఖ్యమంత్రి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. మహేందర్ నిబద్ధతను గుర్తించిన ఉన్నత అధికారులు సేవా పథకానికి ఎంపిక చేశారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గజరావు భూపాల్, ఐపీఎస్, ఐజీపీ మరియు ఏ. రాజేష్, ఎస్పీ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన "సేవా పథకం" అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ... అవార్డు అందుకోవడం తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని తెలిపారు. తన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించిన ఐజీపీ కి, ఎస్పీ కి కృతజ్ఞతలు, తెలిపారు.



# దేవరకొండలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి):
దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారిక వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను



సైతం పణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలు ఎనలేనివని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కేతేపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కేతపల్లి ఆగస్టు 15 ప్రజా జ్యోతి
కేతేపల్లి: మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పిట్టల వెంకట్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జ్ పబ్బు వెంకటేశ్వర్లు హాజరై దేశ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అయితగోని అనిత, సమ్మెట విజయలక్ష్మి, తాడోజు నరసింహచారి, చెరుకు రోశయ్య, గోపనబోయిన కృష్ణ, జటంగి రామచంద్రయ్య, ఇరగదిండ్ల పద్మ, తోవిటి అఖిల్, మున్న నగేష్, తిరుగుడు శైలజ, సమ్మెట నందివర్ధన్, లింగాల చిరంజీవి, లింగాల లక్ష్మయ్యతో పాటు పలువురు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు: పలు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, ఆగస్టు 15 ,( ప్రజా జ్యోతి ) :
దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, దేశభక్తి స్ఫూర్తితో జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని, పట్టణంలోని పలు ప్రభుత్వ



కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం: ఎమ్మెల్యే సామెల్

## స్వాతంత్ర్య స్ఫూర్తితో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

తుంగతుర్తి, ఆగస్టు 15:
తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.80 వ





స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు.అనంతరం ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం నియోజకవర్గం కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు సుమారు రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి పథం లో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మురిసిన మువ్వన్నెల పతాకం...

## గ్రామ గ్రామాన ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన జాతీయ జెండాలు రెపరెపలాడగా, విద్యార్థులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి ఎండి.గౌస్ పాషా, తాహసిల్దార్ కార్యాలయం లో ఎమ్మార్వో కేదారి తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, ప్రిన్సిపాల్ లు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు, సర్పంచులు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, యువజన సంఘాల






అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొంది. తుంగతుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మందుల సామెల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దయానందం, పోలీస్ స్టేషన్ లో సీఐ ఉపేందర్ రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చలపతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దేవప్రసాద్, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ శ్రీదేవి, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం యాదమ్మ, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ లింగయ్య, పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ లింగా నాయక్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ గిరిధర్ రెడ్డి,సొసైటీ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రంథాలయంలో చైర్మన్ గంగరాజు యాదవ్, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లాడి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ ఉపాధ్యాయులు ప్రసంగించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. పలుచోట్ల విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం 'జనగణ మన' ఆలాపనతో కార్యక్రమాలు ముగిశాయి. గ్రామ గ్రామాన ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, ఉత్సాహంగా పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేవరకొండ, ఆగస్టు 15, ( ప్రజా జ్యోతి ) :

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఉదయం 8 గంటలకు అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి సభ్యులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా వందనం సమర్పించిన అనంతరం దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. యువత మహనీయుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. కేవలం హక్కులను అనుభవించడమే కాకుండా, దేశం పట్ల తమ బాధ్యతలను నెరవేర్చడమే నిజమైన స్వాతంత్రమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, వంగూరు వెంకటేశ్వర్లు,



వల్లమళ్ల ఆంజనేయులు, సముద్రాల వెంకన్న, జగదీశ్వర్ ఆచారి, కరాటే మాస్టర్ గోపి, మాకం మహేష్, శ్రీనయ్య, నరేష్, బాలాజీ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, అశోక్ , సురేష్, రాము, పలువురు క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ యూసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు

దేవరకొండ, ఆగస్టు 15 , ప్రజా జ్యోతి) : దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ





స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం స్థానికంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బండారు సుధాకర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు బండారు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వతంత్రం అని కొనియాడారు. దేశం కోసం పోరాడిన వీరులందరికీ ఆయన జోహార్లు అర్పించారు. అనంతరం 'జై జవాన్ – జై కిసాన్' అంటూ చేసిన నినాదాలు మిన్నంటాయి. జెండా ఆవిష్కరణ అనంతరం సభ్యులందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ వేడుకల సందర్భంగా అసోసియేషన్ సభ్యుల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుండగాని యాకస్వామి, ప్రధాన కార్యదర్శి చింతపల్లి శ్రీను, సహాయ కార్యదర్శులు జెట్టి శంకర్, వనం రమేష్, కోశాధికారి జెల్ల వెంకటేష్, సహాయక కోశాధికారులు గంజి సాయి,



వెంకటేష్, సోషల్ మీడియా విభాగం సయ్యద్ పాషా పాల్గొన్నారు.అలాగే గౌరవ అధ్యక్షులు గులాం జాఫర్, గూడ రాజారావు, గౌరవ సభ్యులు ఎర్ర విజయ్, యాదవ వెంకటరామయ్య, ఆంజనేయులు, కామ్మంపాటి వెంకటేశ్వర్లు, గుండాల శ్రీకాంత్, చాట్ల అఖిల్, మాజీ అధ్యక్షులు షేక్ జావిద్ మరియు అసోసియేషన్ పెద్దలు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# నకిరేకల్ నియోజకవర్గంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నకిరేకల్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి
నకిరేకల్ నియోజకవర్గంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ జాతీయ జెండాను



ఆవిష్కరించి, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎం.డి. మాజిద్తో పాటు చెనగాని నాగరాజు, రాజశేఖర్, పందిరి, నల్లగొండ మహేష్, ప్రమోద్, జావీద్, నర్సింగ్ మహేష్, వంటెపాక సతీష్, నక్షత్, ప్రభుకుమార్, రామచంద్రయ్య, చేరుపల్లి సైదులు, నగేష్, రఘుపతి, గిరి, రాము, గూడపురి వెంకటేష్, వంటెపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భీరం నర్సిరెడ్డి మృతి అంబారిపేటకు తీరని లోటు

శాలిగౌరారం ఆగస్టు 15 ప్రజా జ్యోతి
శాలిగౌరారం మండలం అంబారిపేట గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భీరం నర్సిరెడ్డి అకాల మరణం గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పలువురు నాయకులు, గ్రామస్థులు అన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో అండగా నిలిచిన భీరం నర్సిరెడ్డి ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. గ్రామ ప్రజలపై ఆయన చూపిన ప్రేమ, చేసిన ప్రజా సేవలను ఎప్పటికీ మరువలేమని, ఆయన సేవలు అంబారిపేట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. భౌతికంగా ఆయన దూరమైనా ప్రజా సేవా స్ఫూర్తి, జ్ఞాపకాలు ఎల్లప్పుడూ తమకు మార్గదర్శకంగా ఉంటాయని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# దేవరకొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ

దేవరకొండ, ఆగస్టు 15, ( ప్రజా జ్యోతి ):
దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కార్యాలయానికి భారీగా చేరుకుని వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి, సెల్యూట్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.మహనీయులకు నివాళులు అర్పించారు. దేశ



స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ వంటి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రసంగం ఎందరో మహానుభావుల త్యాగాల వల్ల వచ్చిన స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగ విలువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, మరియు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల ముగింపులో అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.

# గుడిపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు - సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

దేవరకొండ, ఆగస్టు 15, ( ప్రజా జ్యోతి ) :
గుడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం సమర్పించారు.ఈ వేడుకల్లో మండల రెవెన్యూ అధికారి మధు హాసిని, మండల విద్యాధికారి సముద్రాల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను వారు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న



ప్రముఖులు గ్రామ ప్రతినిధులు గ్రామ కార్యదర్శి విజయ్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు.వివిధ శాఖల అధికారులు జడ్పీహెచ్ఎస్ మరియు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, ఎస్బీఐ బ్యాంక్ ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు, విలేజ్ ఆఫీసర్లు.ఈ వేడుకల్లో స్థానిక పాఠశాలల విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మల్లాపూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**ఇందల్వాయి: (ప్రజాజ్యోతి) ఆగస్టు. 15.** ఇందల్వాయి మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దర్శనం మోహన్ జాతీయ జెండాను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళావతితో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ దర్శనం మోహన్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు పూర్తయి, 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పటికీ పేదల బతుకుల్లో ఆశించిన మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా పేదల సమస్యలను పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాలని ఆయన కోరారు. స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి అందినప్పుడే స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం చేకూరుతుందని సర్పంచ్ దర్శనం మోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెంబడి రాజేశ్వర్. గంగాధర్ గౌడ్. నారాయణ. రాజమోహన్. కే గంగా దాస్. దశరథం. జె గంగాధర్. ఎం గంగాధర్. రజిని. మౌనిక. కావ్య. పద్మ. సరోజ. పంచాయతీ సెక్రటరీ జిపిఓ కామ్దారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 15** ఇందల్వాయి: మండల కేంద్రంలోని గండి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, నోట్‌బుక్స్‌ను దాత విస్లావత్ రాజు నాయక్ పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన







కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ మేడం చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాత రాజు నాయక్ చేసిన సేవలను పలువురు అభినందించారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనిత కుమార్ ఆధ్వర్యంలో దాత విస్లావత్ రాజు నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందించిన రాజు నాయక్‌ను అభినందిస్తూ సర్పంచ్ అనిత కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా కొనసాగించాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

### మండల వ్యాప్తంగా
## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**నవీపేట్: (ప్రజాజ్యోతి) ఆగస్టు. 15.** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు పాఠశాలల్లో 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్వో వెంకటరమణ ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరణ గావించి గౌరవ వందనం స్వీకరించారు. మండల పరిషత్తు మరియు ఐకెపి కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనుల కీర్తి ఫలంగా మనకు స్వాతంత్రం లభించిన రోజు కావున వారందరినీ స్మరించుకోవడం గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్ మరియు కార్యాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయిలో ఆగస్టు 17 నుంచి ప్రజావాణి




**ఇందల్వాయి. (ప్రజాజ్యోతి) ఆగస్టు. 17** ఇందల్వాయి: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో అనంతరావు తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు తమకు ఉన్న సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలు, ప్రభుత్వ పథకాలు, స్థానిక పరిపాలనకు సంబంధించిన అంశాలపై వినతులను స్వీకరించి, సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో అనంతరావు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. మండల స్థాయిలోనే ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించే దిశగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. మండల స్థాయిలో ప్రజా ఫిర్యాదులను స్వీకరించే విధానం అమలులో ఉన్నట్లు సంబంధిత నివేదికలు కూడా పేర్కొంటున్నాయి.

### బీర్కూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో
## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 15:** ఎంతోమంది త్యాగమూర్తుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని బీర్కూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుర్గం సాయిలు అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుర్గం సాయిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కొప్పుల గంగాధర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు భారత్ ఎన్నో మైలురాళ్లను అధిగమించి ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, వారి జీవిత గాథలను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకొని దేశ ప్రగతికి పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు నారాయణ గాంధీ, ప్రధాన కార్యదర్శి పుల్లేని విట్టల్, కోశాధికారి పుల్లేని సునీల్,




కార్యవర్గ సభ్యులు నగేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో
## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, ఆగస్టు 15(ప్రజా జ్యోతి న్యూస్)** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..





ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం, దేశభక్తి భావాలను మరింత పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, అల్లాడి నర్సింలు, మాజి మున్సిపల్ చైర్మన్ లు తంజిం,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి డిఆర్ యుసిసి మెంబర్ షేక్ ఫరీద్, కౌన్సిలర్ అబ్దుల్లా, విజయ రాజు, దీపక్, మహిపాల్ యాదవ్, విషు,జాకీర్, జాహెద్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జాతీయ పతాకానికి వందనం: అంబేద్కర్‌కు నివాళి

**అందోల్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జోగిపేటలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దేశభక్తి, సామాజిక సమానత్వ సందేశాన్ని చాటారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణతో పాటు కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, గౌరవం, అవకాశాలు కల్పించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని కార్యక్రమం ద్వారా సందేశమిచ్చారు. ఈ వేడుకల్లో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పి.జైపాల్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు పి.నారాయణ ముదిరాజ్, డి.బి.నాగభూషణం, మాజీ ఎంపీపీలు అర్జునయ్య, రామగౌడ్, బాలయ్య, కౌన్సిలర్లు పట్లూరి శివశేఖర్, నాగరత్నం గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, ఎ. శంకరయ్య, పత్తి విరేశం, మాణిక్ రెడ్డి, బిర్ల శంకర్, ఊస నాగరాజు, ఆకుల శంకర్, యెర్ర సాయిలు, ఖాజ పాష, రఫిక్, మహేష్ యాదవ్, నాయికోటి అశోక్, కరుణాకర్, పరిపూర్ణం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

● సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రభుత్వ పాలన లక్ష్యం
● మంత్రి దామోదర రాజనర్సింహ ● స్వయం సహాయక సంఘాలకు రూ.225 కోట్ల రుణాల పంపిణీ

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి ఆగస్టు 15:-** నెహ్రూ, ఇందిరమ్మ అందించిన సంక్షేమ స్ఫూర్తితో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.







కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. పేదలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు తదితర వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.225 కోట్ల విలువైన రుణాల చెక్కును మంత్రి పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవడంతో పాటు, చిన్నతరహా వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలను చేపట్టి అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను మంత్రి దామోదర రాజనర్సింహ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు సంగీత,



పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





### తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో
## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

◆ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 15 :** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలు, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మువ్వన్నెల జెండా రెపరెపలతో, దేశభక్తి నినాదాలతో తూప్రాన్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం దేశభక్తి భావంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సమతా కాశి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# మెరిసిన చేర్యాల నకాశీ కళ

◆ తెలంగాణ జానపద కళకు గవర్నర్ ప్రశంసలు

**సిద్దిపేట,ఆగస్టు 15,(ప్రజాజ్యోతి):** తెలంగాణ జానపద కళా వైభవానికి ప్రతీకగా నిలిచిన చేర్యాల నకాశీ చిత్రకళకు రాజ్‌భవన్‌లో విశేష గౌరవం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌భవన్‌లో నిర్వహించిన 'ఎట్ హోమ్' కార్యక్రమంలో నకాశీ మాస్కులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎట్ హోమ్ ఏర్పాట్లలో భాగంగా ప్రదర్శించిన నకాశీ మాస్కులను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా ఆసక్తిగా తిలకించారు. నకాశీ కళలోని సృజనాత్మకత, ప్రత్యేకతకు గవర్నర్ ముగ్ధులయ్యారు. ప్రముఖ నకాశీ కళాకారుడు దనాలకోట రాకేశ్‌ను అభినందించి, కళకు సంబంధించిన విశేషాలను అడిగి తెలుసుకున్నారు. నకాశీ మాస్కుల తయారీ విధానం, ఉపయోగించే ముడిసరుకు, కళా సంప్రదాయాల గురించి రాకేశ్ గవర్నర్ దంపతులకు వివరించారు. తన తండ్రి, ప్రముఖ నకాశీ కళాకారుడు దనాలకోట వైకుంఠం వద్ద ఈ కళను అభ్యసించినట్లు తెలిపారు. చేర్యాల నకాశీ కళకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో తన తండ్రి చేసిన కృషిని వివరించిన రాకేశ్, 2024లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దనాలకోట వైకుంఠం ప్రతిభను ప్రత్యేకంగా ప్రస్తావించిన విషయాన్ని గుర్తుచేశారు. దశాబ్దాలుగా నకాశీ కళను కాపాడుతున్న ఆయన కృషికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు. లోక్‌భవన్ దర్బార్ హాల్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నకాశీ చిత్రాలను ఏర్పాటు చేశారు. బతుకమ్మ, రామాయణం, కృష్ణలీలలు, గ్రామీణ మహిళల జీవన దృశ్యాలు, వినాయక జననం తదితర ఇతివృత్తాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చేర్యాల నకాశీ చిత్రకళ తెలంగాణ జానపద కళా సంపదలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని గవర్నర్ అన్నారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఇలాంటి సంప్రదాయ కళలను పరిరక్షించడం, కళాకారులను ప్రోత్సహించడం, భావితరాలకు ఈ కళా వారసత్వాన్ని అందించడం అందరి బాధ్యత న్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శశీకిరణాచారి తదితరులు పాల్గొన్నారు.






# జెండా పండుగకు జనం జేజేలు

◆ ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ◆ మువ్వన్నెల జెండాలతో మార్మోగిన మండల కేంద్రం

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 15:** ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్దుర్తి మండల కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రతేక అధికారి రాకేష్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కరుణాకర్ రెడ్డి అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాలు రెపరెపలాడగా.. పరిసర ప్రాంతాలు దేశభక్తి వాతావరణాన్ని సంతరించుకున్నాయి. అధికారులు, ఉద్యోగులు జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారని అధికారులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. యువత దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్య, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు






### బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో
## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

◆ త్రివర్ణ పథాకాన్ని ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి
◆ అమరవీరుల త్యాగఫలితమే ఈనాటి స్వాతంత్ర్య దినోత్సవం
◆ స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం చిరస్మరణీయం
◆ మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకురాలు పద్మాదేవేందర్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి)** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు పద్మా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం వెనుక ఎందరో అమరవీరుల త్యాగాలు, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం ఉన్నాయని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ళ శశిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ లు ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్, బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లు ఆకిరెడ్డి క్రిష్ణారెడ్డి, గంగా నరేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు న్యాయవాది జీవన్ రావు, మెదక్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ గడ్డమీది క్రిష్ణా గౌడ్, మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు మామిండ్ల ఆంజనేయులు, జుబేర్ అహ్మద్, మాయా గంగమణి మల్లేశం, మ్యాదరి దీపక్ కుమార్, ఖాజా సోహేల్, సాయి, మాజీ కౌన్సిలర్ లు ప్రభురెడ్డి, కిషోర్, ఆర్.కె. శ్రీనివాస్ లతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగారెడ్డి, సయ్యద్ సాదిక్ అలీ లతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి

**మెదక్ (ప్రజాజ్యోతి)** స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నటువంటి మంత్రి వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కలెక్టర్ ఎస్పీ మరియు ఇతర ప్రభుత్వ అధికారులు. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మెదక్ పట్టణంలో ఎస్పీ ఆఫీస్ నందు గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసినటువంటి స్వతంత్ర దినోత్సవ వేడుకలలో మంత్రులు ఎమ్మెల్యే మరియు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొని అంగరంగ వైభవంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనిపించిన టువంటి ప్రభుత్వ అధికారులకు స్వతంత్ర దినోత్సవ పురస్కారాలు కూడా అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చిన్న పిల్లలు భరతమాత మరియు ఇతర వేషధారణలో పండగ వాతావరణాన్ని సృష్టించారు చిన్నపిల్లలు విద్యార్థులు దేశభక్తి నెలకొని వారు సంతోషాన్ని వ్యక్తపరిచారు.












# అభివృద్ధికి నోచుకోని 12వ వార్డు

◆ ఎక్కడికక్కడే వార్డులో సమస్యలు
◆ సమస్యలను పట్టించుకోని వార్డ్ కౌన్సిలర్
◆ వార్డుకు మంజూరైన నిధులు ఏమయ్యాయి
◆ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క బాల వెంకన్న డిమాండ్

**దుబ్బాక, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో 12 వార్డ్ కౌన్సిలర్ విఫలమయ్యారని , కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క బాల వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం రోజున వారు మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో వార్డును అభివృద్ధి చేస్తానంటూ ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి గెలిచిన తర్వాత మాట మార్చి వార్డులు కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. 12వ వార్డులో మురికి కాలువలు ఎక్కడికక్కడే నిండిపోయాయని, రోడ్డుపైన గడ్డిని కూడా తెలియకుండా అలాగే ఉంచడం జరిగిందన్నారు. ఆ చెత్తాచెదారం వల్ల వార్డులోని ప్రజలకు జ్వరాలు రావడం జరుగుతుంది అన్నారు. దుబ్బాకలో 14వ వార్డు 18 వ వార్డు 20 వార్డులో అభివృద్ధి జరుగుతున్న మరి దుబ్బాక మున్సిపాలిటీకి చెందిన 12వ వార్డు ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వార్డుల అభివృద్ధికి 50 లక్షల రూపాయలు మంజూరు చేసిందని కానీ నేటి వరకు 12 వ వార్డు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది అన్నట్టు మురికి కాలువలు, సిసి రోడ్లు స్ట్రీట్ లైట్లు ఇలాగా అనేక సమస్యలు వార్డులో పేరుకు పోయాన్నారు. ఇప్పటికైనా వార్డు కౌన్సిలర్ అధికారులు వార్డ్ అభివృద్ధిని చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్వర్యంలో ఆదారి వెంకన్న, బండి మధు,తొట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

◆ చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి
◆ పదో తరగతి ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకం
◆ గ్రామ సర్పంచ్ బాలెంల శ్రీలత - రామచంద్రారెడ్డి

**దుబ్బాక, ప్రతినిధి ఆగష్టు 15 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామ సర్పంచ్ బాలెంల శ్రీలత రామచంద్ర రెడ్డి అన్నారు. శనివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దుబ్బాక మండలం హబ్షీపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 2024--25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులు ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థి విష్ణు వర్ధన్ రెడ్డికి రూ,3 వేలు,ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థి బాలెంల శశివర్ధన్ రెడ్డికి రూ. 2 వేలు, తృతీయ ర్యాంకు సాధించిన విద్యార్థి బైతి నవ్య కు రూ. 1 వెయ్యి నగదు బహుమతిని అందజేశారు. 80వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాలెంల శ్రీలత రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ... ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో చదువుపై మరింత ఆసక్తి, పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రతిభావంతులను ప్రోత్సహించిన సర్పంచ్‌కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోల్గం ప్రవీణ్ గౌడ్,వార్డులు మెంబర్స్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## చౌడాపూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్ళపల్లి మొగులయ్య
- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించాలి - మొగులయ్య
- సమానత్వం,సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ముందుకు పిలుపు
- వేడుకల్లో పాల్గొన్న మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు

**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 15 :** చౌడాపూర్ మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగలపల్లి మొగులయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తల, పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, యువకులు, చౌడాపూర్ మండల నాయకులు తదితరులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు.అనంతరం దేశభక్తి నినాదాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## సమరయోధుల త్యాగాలు యువతకు స్ఫూర్తి

- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్
- కొత్తూరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- ఎస్బిఐ కార్యాలయం ముందర జెండా ఎగరవేసిన సుదర్శన్ గౌడ్





**కొత్తూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మున్సిపల్ లోని ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ..స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలతో మనకు స్వేచ్ఛ లభించిందని, వారి త్యాగాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందూరి శ్రీనివాస్, కమ్మరి జనార్ధన్ చారి,కరోళ్ల సురేందర్,ఆంజనేయులు గౌడ్,చిలకమర్రి నరసింహ, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తుప్పర రమేష్, అంజి నాయక్,ప్రవీణ్ రెడ్డి చింత సాయి తేజశ్వర్, నరసింహ గౌడ్, కొండ రెడ్డి సుమన్, అనిల్, రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్ ఐపీఎస్





**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం. రమేష్ హాజరయ్యారు.ముందుగా సీపీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించారు. ఈ సంధర్భంగా సైబరాబాద్ సీపీ డా.ఎం.రమేష్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యశీ సాధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని సీపీ అన్నారు.అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందినప్పటికీ రాజ్యాంగ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలు,చట్టాల అమలులో సమస్యల కారణంగా స్థిరత్వాన్ని సాధించలేకపోయాయని, భారతదేశం మాత్రం బలమైన ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థతో 80 ఏళ్లుగా స్థిరంగా ముందుకు సాగుతోందని తెలిపారు. దేశం సాధించిన ప్రగతికి ప్రతి భారతీయుడు గర్వపడాలని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆర్థిక, భౌగోళిక,వాణిజ్య, సాంకేతిక మార్పులు, అంతర్జాతీయ సవాళ్లను భారత్ సమర్థంగా ఎదుర్కొంటూ స్వయం సమృద్ధి దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని సీపీ తెలిపారు. హైదరాబాద్,తెలంగాణ శాస్త్ర,సాంకేతిక, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని తెలిపారు.

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలవాలన్నది మన లక్ష్యమని,ఈ లక్ష్యాన్ని సాధించేందుకు దేశ ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమలు, సాంకేతిక రంగం,ఉపాధి అవకాశాలు మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజలకు, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ద్వారా అభివృద్ధికి పోలీస్ శాఖ తన వంతు సహకారం అందిస్తుందని, ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం కల సాకారం అవుతుందని సీపీ అన్నారు.

హైదరాబాద్‌లో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, ఇతర పెట్టుబడులు పెరగాలంటే శాంతిభద్రతలు కీలకమని,ఈ విషయంలో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని సీపీ అన్నారు.ప్రజా కేంద్రిత పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు సైబరాబాద్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు.శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహించడం ద్వారా హైదరాబాద్ అభివృద్ధికి,మరిన్ని పెట్టుబడులు రావడానికి పోలీసులు తమ వంతు సహకారం అందిస్తున్నారని చెప్పారు.విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన నలుగురు పోలీసు సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు, మరో 15 మంది పోలీసు సిబ్బందికి సేవా పతకాలను సీపీ అందజేశారు.పతకాలు అందుకున్న వారిని అభినందించి,ఇదే అంకితభావంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబాలకు చెందిన చిన్నారులకు బహుమతులు అందజేసి, వారితో కలిసి సీపీ డా.ఎం.రమేష్ ఫొటోలు దిగారు. చిన్నారులతో ముచ్చటించి వారికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ డా. ఎం.రమేష్, సైబరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ,కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్.శ్రీనివాస్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్.సుధీంద్ర, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఏడీసీపీలు, ఏసీపీలు,పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకం
- ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి





**పరిగి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులతో కలిసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది కోట్లాది భారతీయుల త్యాగ ఫలితమని, స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్న నేటి తరానికి దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలపై అవగాహన ఉండాలని అన్నారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, విద్య, విజ్ఞానం, సాంకేతిక రంగాల్లో ముందుకు సాగుతూ భారతదేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. అనంతరం అందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్, పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి, ఎంపీడీఓ హరి ప్రియ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయులు బసప్ప
- ఆశ్రమ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం
- దేశభక్తి చాటిన కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు
- స్వాతంత్ర్య వేడుకల్లో అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 15 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు బసప్ప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని,విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొని దేశభక్తిని చాటారు.అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు, గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దస్తయ్య, మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల బృందం,గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు విద్యార్థులు మహిళలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్









**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసనసభా పతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహ మెహ్రాతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రసాద్ కుమార్, జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి ఆయా శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని పరిశీలించారు. వ్యవసాయం, ఉద్యానవనం, గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక, అటవీ, విద్య, వైద్యారోగ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, రవాణా తదితర శాఖల స్టాళ్లు ఆకట్టుకున్నాయి. మహిళా సంఘాలకు రూ.179.18 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కును ఈ సందర్భంగా అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

**దేశభక్తి చాటిన చిన్నారుల ప్రదర్శనలు :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కేజీబీవీ వికారాబాద్, సంగం లక్ష్మీబాయి, జవహర్‌లాల్ బాల కేంద్రం, జెడ్పీహెచ్ఎస్ బాలికలు, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలురు, అనంతగిరిపల్లి, ట్రైబల్ వెల్ఫేర్, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలకు అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చారు. చిన్నారుల ప్రదర్శనలకు హాజరైన ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకటాచారి, ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, అటవీ శాఖ అధికారి ఎస్ఎఫ్‌సీ రంగరాజు, ఆర్డీఓ వాసుచంద్రతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెసొనెన్స్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విద్యార్థి నాయకత్వానికి నూతన దిశ, ఇన్వెస్టిచర్ సెర్మనీకి ముఖ్య అతిథిగా జేడీ లక్ష్మీనారాయణ





**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** వనస్థలిపురం రెసొనెన్స్ స్కూల్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించారు. అదే సందర్భంగా ప్రతిష్టాత్మకమైన ఇన్వెస్టిచర్ (విద్యార్థి నాయకత్వ ప్రమాణ స్వీకార) వేడుకను కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె.డి.లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ వేడుకల్లో విద్యార్థులు,అధ్యాపకులు, పాఠశాల యాజమాన్యం పాల్గొని భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని స్మరించుకుంటూ క్రమశిక్షణ,బాధ్యత, నాయకత్వం,దేశ సేవ వంటి విలువలను మరింత బలపరిచారు.ఈ కార్యక్రమం లో రెసొనెన్స్ స్కూల్స్ మరియు జూనియర్ కాలేజీల మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా,రెసొనెన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.వి.గురు రాజ్,అకడమిక్ ఆపరేషన్స్ హెడ్ శ్రీమతి సుజాత,పరిశోధన మరియు అభివృద్ధి విభాగం అధిపతి, రాజ్‌కుమార్,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమైంది.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఐక్యత, స్వేచ్ఛ, జాతీయ గౌరవాన్ని ప్రతిబింబించాయి. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులు అవగాహన చేసుకునేలా ఈ వేడుకలు ప్రేరణనిచ్చాయి.ఈ సందర్భంగా నిర్వహించిన ఇన్వెస్టిచర్ వేడుకలో నూతనంగా ఎంపికైన విద్యార్థి మండలి సభ్యులకు వారి బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. యువ నాయకులు నిజాయితీ,జట్టు భావన, క్రమశిక్షణ, బాధ్యతాయుత నాయకత్వంతో పాఠశాల విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

**ముఖ్య అతిథి జె.డి. లక్ష్మీనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...** క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,సమాజం పట్ల బాధ్యతా భావం పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా ఆత్మవిశ్వాసం కలిగిన, విలువలతో కూడిన బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా రెసొనెన్స్ స్కూల్స్ మరియు జూనియర్ కాలేజీల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ...స్వాతంత్ర్యం మనకు స్వేచ్ఛతో పాటు బాధ్యతను కూడా ఇస్తుంది. రెసొనెన్స్‌లో విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా నాయకత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, విలువలను పెంపొందించేలా ఉండాలి. విద్యార్థి మండలి వంటి అవకాశాల ద్వారా విద్యార్థులు బాధ్యతను స్వీకరించి, జట్టు భావనతో పనిచేసి భవిష్యత్ నాయకులుగా ఎదగాలని మేము ప్రోత్సహిస్తున్నాం అని తెలిపారు.కార్యక్రమం చివరలో విద్యార్థులు ఐక్యత, సమగ్రత, బాధ్యత, దేశ సేవ విలువలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం మరియు ఇన్వెస్టిచర్ వేడుకల సంయుక్త నిర్వహణ ద్వారా రెసొనెన్స్ స్కూల్, వనస్థలిపురం విద్యార్థులను కేవలం విద్యాపరంగా కాకుండా ఆత్మవిశ్వాసం కలిగిన, క్రమశిక్షణ గల,బాధ్యతాయుతమైన భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దాలనే తన నిబద్ధతను మరోసారి చాటింది.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యం

- చైర్‌పర్సన్ రజిత వెంకటేష్
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డా. టి.రామ్మోహన్ రెడ్డితో కలిసి నిత్యావసర వస్తువుల పంపిణీ



**పరిగి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :** పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పరిగి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డితో కలిసి సబ్బులు, నూనెలు, టవల్స్ తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యోదయానికి ముందే విధుల్లోకి వచ్చి వీధులను శుభ్రపరుస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు కొనియాడదగినవని అన్నారు. కార్మికుల సంక్షేమానికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, పనివేళలు, జీతభత్యాలు లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## మాదాపూర్ సిఎంసి కార్యాలయములో ఘనంగా స్వాతంత్ర దిన వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** 2026 ఆగస్టు 15న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, మాదాపూర్‌లోని ఎన్ఏసి భవనంలోని సీఎంసి ప్రధాన కార్యాలయంలో ఉదయం 8:15 గంటలకు సీఎంసి కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు, చీఫ్ ఇంజినీర్లు, చీఫ్ సిటీ ప్లానర్, విజిలెన్స్ విభాగం, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో అంకితభావంతో, ప్రశంసనీయమైన సేవలు అందించిన పారిశుధ్య సిబ్బందిని ఎన్ఏసి,మాదాపూర్, హైదరాబాద్‌లో ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

సత్కరించబడిన పారిశుద్ధ్య సిబ్బంది...

శేరిలింగంపల్లి జోన్ నార్సింగి-45 -- కామణి పద్మమ్మ, పటాన్‌చెరు-46 -- కొండ రమేష్,

అమీన్‌పూర్-47 -- బి. రాజు,మియాపూర్-48 -- ఉప్పలమ్మ, శేరిలింగంపల్లి-49 -- పెంటమ్మ

కూకట్‌పల్లి జోన్ 6. మాదాపూర్-50 -- పి. లక్ష్మి

ఆల్విన్ కాలనీ-51 -- ఎ. సత్యమ్మ,

కూకట్‌పల్లి-52 -- జి. నవనీత,

మూసాపేట్-53 -- అర్రవల్లి విజయ,

కుత్బుల్లాపూర్ జోన్, చింతల్-54 - సి.మానెమ్మ,. జీడిమెట్ల-55 - ఎ.నర్సింహారావు కొంపల్లి-56 - ఆర్. స్వరూప గాజులరామారం-57 - వోని యాదగిరి

నిజాంపేట్-58-డి.ప్రమీల, దుండిగల్-59-వి.నరేష్, మేడ్చల్-60-దొమ్మ యాదమ్మ వీరికి సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ప్రశంస పత్రాలు అందజేశారు.


## మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ అనూ ఫర్నిచర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ,మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఖాజాగూడ గ్రామంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఖాజా గూడా గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం,గచ్చిబౌలి డివిజన్, ఖాజాగూడ గ్రామం లో హరితహారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఆయన వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు, జిహెచ్ఎంసి సిబ్బంది, మహిళలు, పిల్లలు కూడా మొక్కలు నాటడంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. ప్రతి ఇంటి ముందు, ప్రతి వీధిలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత" అని పిలుపునిచ్చారు. కార్యక్రమం చివరిలో నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను స్థానికులు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముల ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

మెట్‌పల్లి, ఆగస్టు 15,ప్రజా జ్యోతి :
ఎందరో మహాత్ములు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన ప్రాణత్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని టీయూడబ్ల్యూజే–ఐజేయూ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన



మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి దేశభక్తి, పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, గౌరవం లభించేలా కృషి చేయడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజలకు–ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, శాంతి, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, దాసం కిషన్, మక్సూద్, పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివకుమార్, ఎండి సమీయుద్దీన్, పొనగాని మహేందర్, కుద్ర రాజేందర్, యానం రాకేష్, రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, శశికుమార్, అమ్ముల ప్రవీణ్, సమీర్ అలీ, తెలుకంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

మెట్‌పల్లి, ఆగస్టు 15, ప్రజా జ్యోతి:
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు



లంక శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పట్టణ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడారు. ఎండ, వానను లెక్కచేయకుండా తెల్లవారు జామునే విధులకు హాజరై పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి సంఘం తరపున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్‌పర్సన్ ఓంకార్ నవీన్, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి అనిల్, జవాన్లు ముజీబ్, నిజాం, నరేష్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

ముస్తాబాద్, ఆగస్టు 15( ప్రజా జ్యోతి ):
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం మండల ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు వందల పడకల ఆసుపత్రి ఎక్కడ?

### గట్టెపల్లి దీపక్ 8వ డివిజన్ యువజన అధ్యక్షుడు

తిమ్మాపూర్, ఆగస్టు15 ( ప్రజాజ్యోతి ):
కరీంనగర్ జిల్లా అలుగునూర్ పరిధిలోని గట్టెపల్లి దీపక్ బీఆర్ఎస్ 8వ డివిజన్ యువజన



అధ్యక్షుడు మాట్లాడుతూ అల్గునూర్ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన పడకల ఆసుపత్రి హామీని ఎన్ని రోజులు వాయిదా వేస్తారు ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన తర్వాత హామీని మరిచిపోవడం సరికాదు ఎమ్మెల్యేగా ఇచ్చిన హామీపై స్పష్టమైన సమాధానం చెప్పాలి.ఆసుపత్రి నిర్మాణానికి స్థలం, నిధులు, టెండర్ ప్రక్రియ, నిర్మాణ ప్రారంభ తేదీ అన్నింటినీ ప్రజల ముందు ప్రకటించాలి అని అల్గునూర్ ప్రజలు అడుగుతున్నది ఒక్కటే ఆసుపత్రి హామీ అమలు ఎప్పుడు ప్రజల ఆరోగ్యంతో రాజకీయాలు చేయకుండా,ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని 8వ డివిజన్ ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నాను. హామీకి గడువు ముగిసింది అమలుకు సమయం వచ్చింది అని పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

**జిల్లాలో 1,32,229 మంది లబ్ధిదారులకు పెన్షన్లు**

**కరీంనగర్ అభివృద్ధికి రూ.890 కోట్ల నిధులు**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )
ప్రజా పాలనలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో కార్యక్రమానికి హాజరయ్యారు. పోలీస్ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, విద్యార్థులకు, జర్నలిస్టులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో మహిళలు, బాలికలు ఇప్పటివరకు 8.03 కోట్ల ప్రయాణాలు చేయగా, రూ.366.31 కోట్ల మేర ప్రయోజనం పొందారని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 1.58 లక్షల మంది లబ్ధిదారులకు 9,23,755 సిలిండర్లు అందించామని, ప్రభుత్వం రూ.29.78 కోట్ల సబ్సిడీ చెల్లించిందన్నారు. గృహజ్యోతి పథకం కింద 1,71,622 విద్యుత్ సర్వీసులకు రూ.182.30 కోట్లను ప్రభుత్వం చెల్లించిందని పేర్కొన్నారు.వానాకాలం పంటకు 1,92,628 మంది రైతులకు రూ.206.82 కోట్ల రైతుభరోసా



నిధులు జమ చేశామని మంత్రి తెలిపారు. సన్నరకం ధాన్యం విక్రయించిన 28,659 మంది రైతులకు రూ.71.17 కోట్ల బోనస్ అందించామన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడంతో గత ఏడాది 6,130 ఎకరాల నుంచి ఈ వానాకాలంలో 19,135 ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఊతం:**

మొదటి విడతలో జిల్లాకు 10,506 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 8,557 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు రూ.222 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని, రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి 1,500 ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. ఇంటి పైకప్పు మార్పు కోసం ప్రతి నియోజకవర్గంలో 500 మంది లబ్ధిదారులకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు వెల్లడించారు.

**పెన్షన్లు, రేషన్ కార్డుల పంపిణీ:**

జిల్లాలో 1,32,229 మంది లబ్ధిదారులకు ప్రతి నెలా రూ.30.60 కోట్ల చేయూత పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 47,138 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 97,013 మంది కుటుంబ సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేశామన్నారు. జిల్లాలో 3,22,198 కుటుంబాలకు ప్రతి నెలా 6,063 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులు అందించే ప్రక్రియ ప్రారంభమైందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా జనవరి నుంచి ఇప్పటివరకు 14,932 మందికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించగా, నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.42.75 కోట్లు చెల్లించామని చెప్పారు. చొప్పదండిలో రూ.37 కోట్లతో 100 పడకల ప్రాంతీయ వైద్యశాల నిర్మాణం పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. మానకొండూరులో రూ.17.5 కోట్లతో 30 పడకల సామాజిక వైద్యశాల నిర్మాణంలో ఉందని తెలిపారు.చొప్పదండి, మానకొండూరు నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు ప్రారంభించామని, 5,351 మంది మహిళలను ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అక్షరాస్యులుగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

**మహిళా సంఘాలకు భారీగా రుణాలు:**

ఇందిరా మహిళా శక్తి పథకం కింద 93 యూనిట్లకు రూ.2.65 కోట్లను మంజూరు చేశామని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 175 స్వయం సహాయక సంఘాలకు రూ.26 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, గ్రామీణ ప్రాంతాల్లో 1,706 మహిళా సంఘాలకు రూ.165.74 కోట్ల రుణాలు అందించామని చెప్పారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్, గంగాధరలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**కరీంనగర్ అభివృద్ధికి రూ.890 కోట్ల నిధులు:**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.840 కోట్ల యూసీఎఫ్, రూ.50 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రూ.158 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ



రోడ్లు, డ్రైన్లు, మంచినీటి పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.భూభారతి చట్టం అమలులో భాగంగా భూవివాదాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సమగ్ర భూసర్వే చేపట్టామని తెలిపారు. మొదటి దశలో 70 గ్రామాలను గుర్తించి 7 గ్రామాల్లో రీసర్వే చేపడుతున్నామన్నారు. ప్రజలకు దూరభారం తగ్గించేందుకు జూన్ నుంచి డివిజన్ స్థాయి ప్రజావాణి ప్రారంభించామని, ఆగస్టు 17 నుంచి మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు.వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, విద్యార్థులు, రైతులు, పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం,పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల, అధికారులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

### దేశభక్తి నినాదాలతో మార్మోగిన కోరుట్ల పట్టణం

కోరుట్ల,ఆగస్ట్ 15 ప్రజాజ్యోతి:
కోరుట్ల పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకులు అజార్ భాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రఘు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు



మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.అలాగే అజార్ భాయ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జెండా ఆవిష్కరణ కార్యక్రమం మాత్రమే కాదని, దేశం కోసం త్యాగాలు చేసిన వీరులను స్మరించుకునే పవిత్రమైన రోజని అన్నారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.దేశభక్తి నినాదాలు, జాతీయ గీతంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, యువతకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

ముస్తాబాద్: ఆగస్టు 15( ప్రజా జ్యోతి ):
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారం ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేటీఆర్ సిరిసిల్ల ప్రాంతం నుంచి శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తూ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం చురుకుగా పాల్గొన్నారని అన్నారు. స్వరాష్ట్రం సాధించిన అనంతరం మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ రంగాన్ని తెలంగాణలో విస్తరించి, రాష్ట్రానికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. కేటీఆర్‌కు భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని నాయకులు ఆకాంక్షించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా కీలక పాత్ర పోషించే అవకాశం కేటీఆర్‌కు రావాలని, ఆయన నాయకత్వం ద్వారా దేశ యువతకు మరిన్ని అవకాశాలు లభించి దేశ అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. కేటీఆర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు, యువత ఐక్యంగా పనిచేసి భవిష్యత్తులో కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, ఎండి. జహంగీర్, శీలం వెంకటేష్, మోతె రవి, పోతారం సతీష్, చందనం ఆంజనేయులు, పడిగె ఆంజనేయులు, భనుక నాగరాజు, కోడె శ్రీనివాస్, వంగూరి దిలీప్, మనీష్, సుంచు నర్సింలు, కొమ్మేటి రాజమల్లు, గంగారి అజయ్, ఇర్రి శ్రీ వాస్తవ్, సిరిసిల్ల పవన్, స్వామి, కరెడ్ల మల్లారెడ్డి, కట్ట దేవరాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలోటి.డబ్ల్యూ జే.ఎఫ్‌ఆధ్వర్యంలోఘనంగా80వస్వాతంత్ర్యదినోత్సవవేడుకలు

వేములవాడ,ఆగస్టు,15:ప్రజాజ్యోతి.
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడబ్ల్యూజేఎఫ్ వేములవాడ అధ్యక్షులు బొప్ప భిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు బొప్ప భిక్షపతి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు



తమ జీవితాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో అనేకమంది వీరులు, త్యాగధనులు చేసిన పోరాటం ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. యువత దేశ చరిత్రను తెలుసుకొని, దేశ ప్రగతికి తమ వంతు కృషి చేయాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జెండా ఆవిష్కరణకు మాత్రమే పరిమితం కాకుండా.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తుచేసుకునే రోజుగా భావించాలని పేర్కొన్నారు. దేశం పట్ల ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో,టి.డబ్ల్యూ.జేఎఫ్,సభ్యులు గొల్లపల్లి.వేణు, తొగరి.కరుణాకర్, కొప్పుల. ప్రసాద్, షబ్బీర్, షహీద్ పాషా, మూర్తిరెడ్డి, మధు, భిక్షపతి, భరత్, శ్రీనివాస్, సురేందర్, మునిష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14(ప్రజాజ్యోతి ):
స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల, హెరిటేజ్, ఎక్స్‌ప్లోరికా విద్యాసంస్థలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు గారు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులచే నిర్వహించబడిన మార్చ్ ఫాస్ట్ చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత,అనుకర్ రావు, వినోద్ రావు, రాకేశ్, ప్రాచి, వి.యు.యం.ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, గోపికృష్ణశర్మ, శ్రీకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింగరేణి పివిఎన్ఆర్ కాలనీలో

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి ఆగస్టు15 (ప్రజాజ్యోతి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణి పి వి ఎన్ ఆర్ కాలనీలో శనివారం స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకట చారి పాల్గొని, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి సింగరేణి ఏరియాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉద్యోగుల కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగులు గా రవి కుమార్ సివిల్ ఆఫీసర్ జనరల్ మేనేజర్,నర్సింహారావు డాక్టర్ డిస్పెన్సరీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆఫీస్,కాటమనేని శ్రీధర్ జె వి ఆర్ ఓ సి కార్పొరేట్, షేక్ ఆశ బేగం హెడ్ స్టాఫ్ నర్స్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆఫీస్,వెంకటరెడ్డి జె వి ఆర్ ఓసి జనరల్ మేనేజర్ ఆఫీస్, తాడూరి చారీ జె వి ఆర్ ఓ సి జనరల్ మేనేజర్ ఆఫీస్,సి ఎచ్ మోహన్ జె వి ఆర్ సి ఎచ్ పి జనరల్ మేనేజర్ ఆఫీస్,అల్లి శ్రీనివాస్ కిష్టరం ఓ సి జనరల్ మేనేజర్ ఆఫీస్,సాగర్





కిష్టారం ఓ సి జనరల్ మేనేజర్ ఆఫీస్ నందు ఉత్తమ ఉద్యోగి అవార్డులు పొందినారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ సముద్రాల సుధాకర్,ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరావు సింగరేణి అధికారులు, ఉత్తమ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ
- విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం అందజేసిన సర్పంచ్, ఉప సర్పంచ్ దంపతులు

**బోనకల్, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం నగదు బహుమతులు అందజేశారు. పదో తరగతి ఫలితాల్లో 528 మార్కులతో ప్రథమ స్థానం సాధించిన గంగుల హారికకు, 520 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన గంగుల లలితకు నగదు బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులను



ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు కొండ, సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, గంగుల పుల్లయ్య, తేళ్లూరి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించారు.

# విద్యార్థులు దేశ సేవలో ముందుండాలి

- సర్పంచ్ నిర్మల కుమారి

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** విద్యార్థులు దేశ సేవలో ముందుండాలని జమలాపురం సర్పంచ్ నిర్మల కుమారి అన్నారు. శనివారం ఎర్రుపాలెం లోని భవిత డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు కాలినడకన జమలాపురం చేరుకొని సర్పంచ్ నిర్మల కుమారి కి 80 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ అకాడమీలో శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్క విద్యార్థి ఆర్మీ నేవీ పోలీస్ తదితర విభాగాలలో మంచి ఉద్యోగాలను పొంది తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత ప్రతి ఒక్క విద్యార్థి అంకితభావంతో దేశ సేవ చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం



విద్యార్థులకు అకాడమీ చైర్మన్ పూల నాగరాజు తో పాటుగా సర్దార్ జమలాపురం కళాశాల అధ్యాపకులకు శుభాకాంక్షలతో పాటుగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగిరెడ్డి రమేష్ గద్దల శ్రీనివాసరావు రామావత్ గోపి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు రమేష్ బాబు

**అశ్వాపురం, అగస్ట్ 15,ప్రజాజ్యోతి** అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఉత్సాహంగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు స్వాతంత్ర్య సమరయోధుల సేవలను కొనియాడారు.

# కోర్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇల్లందు, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం ఇల్లందు కోర్టులో జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి స్వరూప కాటం జెండాను ఎగురవేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి, వారి అమూల్యమైన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పోలీస్, ఎక్సైజ్, ఫారెస్ట్ శాఖల అధికారులు, సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మిస్ట్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి ఆగస్టు15(ప్రజాజ్యోతి)** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారనాడు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కొత్తూరు. సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ నాయకులను స్మరిస్తూ,వారి పటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భం లో ఆయన కళాశాలలో వివిధ విభాగాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు మరియు అధ్యాపక బృందానికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ 80 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో మనము వివిధ రంగాలలో సాధించిన స్వయం సమృద్ధిని, ఆర్థిక ప్రగతిని వివరించారు. అదేవిధంగా బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర్యం సాధించి అమరులైన,మన జాతీయ నాయకులైన మహాత్మా గాంధీ ,పండిట్ జవహర్లాల్ నెహ్రూ,సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్ మొదలైన నాయకులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. అదే



విధంగా భారతదేశ ప్రగతి నేటి యువతపై ఆధారపడి ఉన్నదని, అందువలన విద్యార్థిని మరియు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి,తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలను తేవాలన్నారు. అదేవిధంగా కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ కందిమళ్ళ కృష్ణారావు గత నాలుగు దశాబ్దాలుగా విద్యారంగానికి,సామాజిక సేవకు మరియు దాతృత్వ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అందువలన ఆయన సేవలను గుర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనను సత్తుపల్లి మున్సిపాలిటీ కో- ఆప్షన్ సభ్యునిగా నామినేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంలో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ ,మదర్ తెరిసా విద్యాసంస్థల ప్రెసిడెంట్ చలసాని సాంబశివరావు,వైస్ ప్రెసిడెంట్ కొత్తూరు ప్రభాకర్ రావు,జాయింట్ సెక్రటరీ డాక్టర్ కందిమళ్ల కృష్ణారావు, డైరెక్టర్లు కంచర్ల సత్యనారాయణ, కొత్తూరు సత్యనారాయణ మదర్ తెరిసా బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్విఆర్ దీక్షితులు,ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఉదయ్ కిరణ్ భార్గవ్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి.రామచంద్రరావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.రామకృష్ణారెడ్డి వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, జాతీయ నాయకుల పటాలకు పుష్పాంజలి ఘటించారు.

## ఈ నెల 17 న ఖమ్మం కలెక్టరేట్

# వద్ద తలపెట్టిన ధర్నాని జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు

**మధిర ప్రజాజ్యోతి** హామీ ఇచ్చి మూడు సంవత్సరాలు కావొస్తున్న ప్రభుత్వ పెద్దలు మాట నిలుపుకోకపోవడం శోచనీయం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి పి ఆర్ టి యు మధిర మండలశాఖ విస్తృత కార్యవర్గ సమావేశంస్థానిక సంఘ కార్యాలయంలో శనివారంమండల శాఖ అధ్యక్షులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ.. పి ఆర్ సి పెండింగ్ డిఏ లు విడుదల సి పిఎస్ రద్దు చేయాలని కోరుతూ పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17సోమవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాకార్యక్రమానికిఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున హాజరై ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యం ఎల్సి శ్రీపాల్ రెడ్డిగారు, రాష్ట్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి సుంకర బిక్షం గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలపై ప్రభుత్వ పెద్దలను అనేకసార్లు కలిసి ప్రాతినిధ్యం చేయటం జరిగిందని ఉపాధ్యాయ పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సాచివేత ధోరణి అవలంబించడం తోలి పి ఆర్ టి యు ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమ కార్యాచరణను చేపట్టామని పి ఆర్ సి, సి పిఎస్ రద్దు తదితర సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ పెద్దలు సానుకూలంగా ముందుకు రాకపోతే లిభవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరములు కావొస్తున్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోవటం శోచనీయమని పేర్కొన్నారు. ఈ నెల 17న ఖమ్మంలో జరిగే ధర్నాకు మధిర ప్రాంతం నుండి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మధిర మండల శాఖ



అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలె సుధాకర్ రాష్ట్ర బాధ్యులు డి .వెంకటేశ్వరరావు జిల్లా బాధ్యులు సిహెచ్ వి.రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు సీనియర్ బాధ్యులు కొలగాని ప్రసాదరావు పురం సంగారావు మధిర మండల బాధ్యులు పిల్లి నరసింహారావు యం డి జమీర్ కె.శాంత బాబు తెల్ల మేకల శ్రీనివాసరావు, చేడే శ్రీనివాస్ రుద్రపోగు శ్రీనివాస్, వివియన్.రాజు మండల మహిళా ఉపాధ్యక్షురాలు పిడిపి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ హెల్త్ అసిస్టెంట్ అవార్డు అందుకున్న ప్రసాద్

**అశ్వరావుపేట ప్రజాజ్యోతి ఆగస్టు 15** అశ్వరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ .వి.బి ప్రసాద్ కి ఉత్తమ హెల్త్ అసిస్టెంట్ అవార్డు ఎనబై వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ చేతుల మీదుగా అందుకున్నారు. అశ్వరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుదీర్ఘకాలంగా హెల్త్ అసిస్టెంట్ గా ఉత్తమ సేవలు అందించినందుకు ఈ అవార్డును అందజేశారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండటమే కాకుండా తనకు కేటాయించిన హాస్టల్స్ ను దర్శిస్తూ అక్కడ విద్యార్థుల యొక్క ఆరోగ్య రుగ్మతలను గుర్తించి వెంటనే జ్వరం వచ్చిన వారి నుండి రక్తపూతల సేకరించి, వెంటనే ఆర్డిటి పరీక్షలు చేసేవారు. అలాగే వసతి గృహాల చుట్టూ సానిటేషన్కు సంబంధించిన సలహాలు సూచనలు సంబంధిత నిర్వాహకులకు వివరంగా తెలియజేసి శుభ్రంగా ఉండేటట్లు కృషి చేసేవారు. గత సంవత్సరం ఆశా కార్యకర్తల సహాయంతో సుమారు రెండు వందల ఆయిల్ బాల్స్ తయారు చేయించి తన సెక్టార్లోని నిల్వ నీరు ఉన్న ప్రాంతాలలో ఆశా వర్కర్ల చే ఈ బాల్స్ వేయించి దోమల నిర్మూలనకు నడుంబిగించారు తద్వారా డెంగ్యూ మలేరియా దోమలను నిర్మూలించే కార్యక్రమాన్ని విజయవంతంగా , శక్తి వంచన లేకుండా కృషి చేశారు. తన విధులను నిర్వర్తిస్తూనే ఆసుపత్రిలో సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కారానికి ఉపక్రమించేవారు అందులో భాగంగా వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ గదికి మందులు ఇచ్చే ప్రాంతంలో సరైన వసతి లేకుంటే వెంటనే కార్పెంటర్ని పిలిపించి , డోరు ఏర్పాటు చేయించి అందంగా తయారు చేశారు అంతకుముందు డోర్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు



పడేవారు, అంతేకాకుండా వినాయకపురం ఆసుపత్రి ఆవరణలో పేషెంట్లు వచ్చినప్పుడు కూర్చోవడానికి సరైన వసతులు లేకపోవడం గమనించి వెంటనే ప్రైవేటు స్కూల్ యాజమాన్యం వాళ్లను, వికెడివి కళాశాల వారిని, వాసవి క్లబ్ వారిని మరియు పలువురు దాతలను సంప్రదించి సమస్య వివరించి అక్కడ వచ్చినటువంటి పేషెంట్లు ఎలాంటి ఇబ్బంది పడకుండా కూర్చోవడానికి సుమారు ఎనిమిది సిమెంటు బల్లలు వేయించారు. అలాగే అశ్వరావుపేట రూరల్ సబ్ సెంటర్ నందు గతంలో పనిచేసిన ఏఎన్ఎం వెంకటరమణ సహాయంతో సుమారు పన్నెండు వేల రూపాయలు వెచ్చించి పల్లె దవ ఖానా చుట్టూ ఫెన్సింగ్ , గేటు , సొంతంగా డబ్బులు చేరి సగం వేసుకొని తయారు చేయించారు. ఆశా కార్యకర్తలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ తగు జాగ్రత్తలు ఇస్తూ ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే ను మరియు ప్రతి మంగళవారం డ్రై డే ట్యూస్డేను సక్రమంగా వారిచే చేయించేవారు అవసరమైన చోట హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయించేవారు. గత సంవత్సరం వినాయకపురం ఆసుపత్రి ఆవరణలో జెండా ఎగురవేయుటకు సరియైన దిమ్మ లేకపోవడం గుర్తించి వెంటనే స్వతహాగా సుమారు నాలుగు వేల రూపాయలు వెచ్చించి బ్రహ్మాండమైన జెండా దిమ్మెను నిర్మించడం జరిగింది. వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మొత్తం అరవై మంది ఆశా కార్యకర్తలకు రక్తపూతల పుస్తకాలను ఉచితంగా వైద్యాధికారి గారి చేతుల మీదుగా వారందరికీ ఇప్పించడం జరిగింది. దీనికి సుమారు నాలుగు వేల రూపాయలు స్వంతంగా వెచ్చించడం కూడా జరిగింది. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనల మేరకు అశ్వారావుపేట రూరల్ సబ్ సెంటర్ నందు పచ్చదనం పరిశుభ్రం లో భాగంగా పూల మొక్కలు అనేక కూరగాయల మొక్కలు, ములగ, గోంగూర మొక్కలు వేసి ఆశా కార్యకర్తల సహాయంతో వాటిని పరిరక్షించి ఆకుకూరలు, కాయగూరలు తాజాగా కొంతమంది సిబ్బందికి ఆయా ప్రాంతాల ప్రజలకు ఉచితంగా అందజేయడం జరిగింది. ఇలా కేవలం ఉద్యోగ బాధ్యతలే కాకుండా సామాజిక బాధ్యతలను కూడా గుర్తించి పలుమార్లు పాత రింగ్ రోడ్ లో ఉన్న ఆస్పత్రి ఆవరణలో కలుపు మందు కొట్టించడం మరియు బ్లేడ్ ట్రాక్టర్ తో శుభ్రం చేయించడం మొదలు కార్యక్రమాలు చేయించారు. ఈ ఎనబై స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ హెల్త్ అసిస్టెంట్ అవార్డు అందుకున్న ప్రసాద్ కి పలువురు తోటి ఉద్యోగులు ఇతర శాఖల సిబ్బంది , మరియు ఆశా కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జెండాను ఎగురవేసిన ఐఏఎస్‌గా ఎంపికైన పూర్వ విద్యార్థిని

**ఇల్లందు, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 14 నెంబర్ బస్తీలోని మార్గదర్శిని హై స్కూల్లో శనివారం నిర్వహించిన వేడుకలకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థిని, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్సి) నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి భారత పరిపాలనా సేవ (ఐఏఎస్)కు ఎంపికైన భావి ఐఏఎస్ అధికారి లక్ష్మీ రచన జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ మార్గదర్శిని పాఠశాల పూర్వ విద్యార్థిని దేశంలో అత్యున్నత సేవల్లో ఒకటైన ఐఏఎస్ కు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్మీ రచనను ఆదర్శంగా తీసుకొవాలని సూచించారు. లక్ష్మీ రచన విజయం ఈ ప్రాంత యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం కుమారి లక్ష్మీ రచన మాట్లాడుతూ ఐఏఎస్ సాధించడం ఎంతో కఠినమైన లక్ష్యమైనప్పటికీ సరైన ప్రణాళిక, అంకితభావం, పట్టుదల, నిరంతర శ్రమ, క్రమశిక్షణతో దానిని తప్పకుండా సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. తాను ఈ స్థాయికి చేరుకోవడంలో కీలక పాత్ర పోషించిన తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి విఎస్ఆర్ కృష్ణ, దమ్మాలపాటి నాగేంద్ర ప్రసాద్, కొంగర బ్రహ్మం, యాదగిరి కృష్ణార్జునరావులు లక్ష్మీ రచనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## తెలంగాణపై ఏపీ నీటి కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

30 టీఎంసీల నీళ్లు మాత్రమే ఇవ్వాలని.. అంటే 30 శాతం మాత్రమే తెలంగాణకు ఇవ్వండి.. మిగితా నీళ్లు మేం తీసుకుపోతం. అంటే 146 టీఎంసీలు మేం తీసుకెళ్తం.. 30 టీఎంసీలు తెలంగాణ వాళ్లకు ఇచ్చేయండి అని.. ఆయన ఎవరు... తెలంగాణ గురించి రాయడానికి నీకు ఎవరు అధికారం ఇచ్చిండన్నారు. 100 శాతం కృష్ణా బేసిన్‌లో ఉన్న ప్రాంతాన్ని వదిలిపెట్టి నువ్వు కృష్ణా బేసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు కృష్ణా రివర్‌కు 80-90 శాతం నీళ్లు తీసుకుపోతున్నరు. పోతిరెడ్డి పాడు ద్వారా 10 వేల క్యూసెక్కులు అని చెనప్పి 30 వేల క్యూసెక్కుల నీళ్లు తీసుకెళ్లి ఆ ప్రాంతంలో నింపుకుంటున్నరని ఆరోపించారు. తెలంగాణకు ఎన్ని నీళ్లు ఇవ్వాలో డిసైడ్ చేయడానికి వాడు ఎవడు..? ఏపీ ఈఎన్‌సీ లేఖ రాసిన రోజే తెలంగాణ ఈఎన్‌సీ కూడా లేఖ రాశాడు. మాకు కృష్ణా నదిపై రిజర్వాయర్లు లేవు, నీటిని ఏపీకి ఇబ్బంది లేకుండా ఇవ్వాలని తెలంగాణ ఈఎన్‌సీ లేఖ రాశాడు.. ఏదుల, నార్లాపూర్ రిజర్వాయర్లు లేవా..? 10 ఏళ్లలో తెలంగాణ నీటిపై లేని కుట్రలు మళ్లీ ఎందుకు మొదలవుతున్నాయి..? తెలంగాణ ప్రభుత్వం చేతకానిది అనే కదా..? ఏపీ మోచేతి కింద బతుకుతుందనే కదా..? తెలంగాణకు అన్యాయం చేసే అధికారులను వదిలిపెట్టము, జాగ్రత్త అని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. తెలంగాణ ఈఎన్‌సీకి లేఖ రాయమని ఎవరు చెప్పారు..? రేవంత్ రెడ్డి చెప్పాడా..? అని అడిగారు.

## సంగారెడ్డి సభలో రేవంత్ అబద్ధాల ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం 4:20 గంటలకు ప్రసంగం ప్రారంభించి 420 మాటలు మాట్లాడారని మండిపడ్డారు. ఆయన తన ప్రసంగంలో ఉమ్మడి మెదక్ జిల్లా గురించి ఒక్క మాటా మాట్లాడలేదని ధ్వజమెత్తారు. రేవంత్ చేతకానితనం వల్లే సింగూరు ఖాళీ అయిందని ఆరోపించారు. కామారెడ్డి జిల్లాకు మంచినీళ్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి బాగుపడాలని గత ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మూలన పడేసిందని నిప్పులు చెరిగారు. జహీరాబాద్‌లో బసవేశ్వర విగ్రహం ప్రారంభించి ఏడాది అయిందని, ఆ రోజు ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలయ్యాయా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లాలో ఈ మూడేళ్లలో ఒక్క రోడ్డు అయినా వేశారా? అని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఇచ్చారని అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని, కానీ నేడు సంగారెడ్డిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని చెబుతున్నారని ఆగ్రహించారు. నిస్సిగ్గుగా అబద్ధాలు మాట్లాడే రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే రేవంత్ నియామక పత్రాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఎంపీ రాహుల్ గాంధీని పిలిచి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, మాట తప్పినందుకు నిరుద్యోగులకు రేవంత్ క్షమాపణలు చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. గన్‌మెన్లు లేకుండా అశోక్ నగర్‌కు వస్తావా? అంటూ ఈ సందర్భంగా మాజీ మంత్రి సవాల్ విసిరారు. మరోవైపు, రెండేళ్ల ఫీజురీయింబర్స్‌మెంట్ ఎప్పుడూ ఇస్తారో చెప్పాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని ఆ కాలేజీలు, విద్యార్థుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారని మండిపడ్డారు. అలాగే, రైతుల గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు. కేసీఆర్ హయాంలో వరుసగా మూడేళ్లలో రూ.14,656 కోట్లు, రూ.14,721 కోట్లు, రూ.14,721 కోట్లు చొప్పున రైతు బంధు ఇచ్చారని పేర్కొన్నారు. 2024-25లో రేవంత్ ఇచ్చింది రూ.5,057 కోట్లేనని మండిపడ్డారు. 2025-26లో రూ.11 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన దానికంటే రూ.15 వేల కోట్లు రేవంత్ తక్కువ ఇచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సొంత ఊరికి వెళ్లి రుణమాఫీ అయ్యిందో, లేదో అక్కడి రైతులను అడగాలన్నారు. ఆ రైతులు రుణమాఫీ అయ్యిందని చెబితే తాను రాజీనామా చేస్తానని, అవ్వలేదని చెబితే రేవంత్ రెడ్డి రాజీమానా చేస్తారా? అని సవాల్ చేశారు.

## ఇండోనేసియాలో భారీ భూకంపం

మొదటిపేజీ తరువాయి..

ఫ్లోరెస్ ప్రాంతంలో ఈ భూకంపం సంభవించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) తెలిపింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఈ ప్రమాదంలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. తూర్పు నుసా తెంగారా ప్రావిన్స్‌లోని ఎండే నగరానికి సుమారు 68 కిలోమీటర్ల ఉత్తర-వాయువ్య దిశలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రకంపనల తీవ్రత దృష్ట్యా ఇండోనేసియా అధికారులు పలు ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తూర్పు నుసా తెంగారా, పశ్చిమ నుసా తెంగారా, దక్షిణ సులవేసి, ఆగ్నేయ సులవేసి ప్రావిన్సుల్లోని తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీచ్‌లు, నదీ తీరాలకు దూరంగా ఉండటంతో పాటు, అవసరమైతే వెంటనే ఎత్తైన ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు హెచ్చరించారు.ప్రధాన భూకంపం తర్వాత అదే ప్రాంతంలో పలు ప్రకంపనలు సంభవించాయి. వీటిలో 6.1 తీవ్రతతో కూడిన ప్రకంపన కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కసారిగా భూమి కంపించడంతో ఫ్లోరెస్ ద్వీపంలోని ప్రజలు తీవ్ర




భయాందోళనకు గురయ్యారు. సునామీ హెచ్చరికల నేపథ్యంలో వందలాది మంది ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు యూఎస్‌జీఎస్, ఇండోనేసియా అధికారులు తెలిపారు. తీర ప్రాంతాల్లో సముద్రపు అలల తీరును అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారని అన్నారు. అయితే భూకంపం కారణంగా ప్రాణనష్టం, గాయపడిన వారి సంఖ్యపై అధికారిక వివరాలు ఇంకా వెలువడలేదు. సిక్కా ప్రాంతానికి చెందిన యోహన్నా ఎంబు మాట్లాడుతూ, భూకంపం వల్ల అనేక భవనాలు దెబ్బతిన్నాయని, భయపడిన ప్రజలు ఎత్తైన ప్రాంతాలకు పరుగులు తీశారని తెలిపారు. మౌమెరేలోని పెల్నీ పోర్ట్ టెర్మినల్ వద్ద వెయిటింగ్ రూమ్ కూలిపోవడాన్ని తాను చూసినట్లు చెప్పారు. స్థానిక ఆసుపత్రిలో పనిచేస్తున్న 31 ఏళ్ల లూకాస్ లోటార్ కూడా భూకంప సమయంలో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురైనట్లు తెలిపారు. అకస్మాత్తుగా భూమి కంపించడంతో ఆసుపత్రి పరిసరాల్లో ఉన్నవారు బయటకు పరుగులు తీశారని చెప్పారు. అనంతర ప్రకంపనలు కూడా ప్రజల్లో ఆందోళనను మరింత పెంచాయి. ఇండోనేసియా వాతావరణ, శీతోష్ణస్థితి, భూభౌతిక శాస్త్ర సంస్థ సునామీ ముప్పును దృష్టిలో ఉంచుకుని ప్రజలకు పలు సూచనలు చేసింది. సముద్ర తీరాలు, నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని, తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎత్తైన ప్రదేశాలకు తరలివెళ్లాలని సూచించింది. సునామీ హెచ్చరికలు పూర్తిగా ఉపసంహరించే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. తీర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అలల కొలమాన పరికరాల ద్వారా సముద్ర మట్టంలో మార్పులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# హన్మకొండలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి): భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ,, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందన్నారు. హన్మకొండ జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన పౌర సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని కొనియాడారు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు,



ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. దేశ అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, మత్స్య, గృహ నిర్మాణ, విద్య, జీడబ్ల్యూఎంసీ, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను శకటాలు, ప్రదర్శనల ద్వారా వివరించాయి. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చి, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, ప్రదానం చేశారు.కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డిసిపి ధార కవిత, ఆదనపు కలెక్టర్ రవి, డిఆర్ ఓ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, నగర ప్రముఖులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు పరకాలకు సీఎం రేవంత్‌రెడ్డి రాక

### రూ.400 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

పరకాల, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదివారం పరకాల పర్యటనకు రానున్నారు. ఈ



సందర్భంగా నియోజకవర్గంలో రూ.400 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సీఎం పర్యటనను పురస్కరించుకుని పరకాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం పరకాలలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతతో కలిసి స్థానిక అంగడి స్థలంలోని బహిరంగ సభా ప్రాంగణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను పరిశీలించారు. సభా వేదిక, పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎం సభకు భారీగా ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పరకాల నియోజకవర్గంలో రూ.400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రజల చిరకాల అవసరాలను తీర్చే ఈ పనులతో పరకాల అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని అన్నారు.గతంలో శంకుస్థాపన చేసిన పరకాల వంద పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చి పూర్తి చేసిందని మంత్రి తెలిపారు. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కృషి, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఆస్పత్రి అందుబాటులోకి వస్తోందన్నారు. దీంతో పరకాల, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం స్థానికంగానే అందనుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రెండు విడతల్లో పరకాల నియోజకవర్గానికి సుమారు 6 వేల ఇళ్లు మంజూరయ్యాయని మంత్రి వెల్లడించారు. మొదటి విడతలో 3,500, రెండో విడతలో 2,500 ఇళ్లు మంజూరయ్యాయని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున సుమారు రూ.300 కోట్ల ఆర్థిక సహాయం అందనుందని తెలిపారు. అర్హులైన మరిన్ని కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి సభకు పరకాల నియోజకవర్గం నుంచి సుమారు 75 వేల నుంచి 80 వేల మంది ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, అత్యవసర వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని, పరకాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ సునీల్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ పవన్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్‌నేత, పరకాల ఆర్డీవో డీఎస్ వెంకన్న, వివిధ శాఖల అధికారులు అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి భవన్‌లో గ్రాండ్‌గా ఎట్ హోమ్ రిసెప్షన్

మొదటిపేజీ తరువాయి..

స్పీకర్ ఓం బిర్లా సహా పలువురు కేంద్ర మంత్రులు, ఇతర రాజకీయ ప్రముఖులు, దౌత్యవేత్తలు, రాయబారులు, విదేశీ ప్రతినిధులు సహా వందలాది మంది అతిథులు హాజరయ్యారు. వందేమాతరం, జాతీయ గీతం జనగణమన ఆలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ వేదిక వద్దకు చేరుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకుల్ని, విశిష్ట అతిథుల్ని



ఆప్యాయంగా పలకరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ అతిథులతో ముచ్చటిస్తూ కనిపించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తన సతీమణి సవితా కోవింద్‌తో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) జస్టిస్ సూర్యకాంత్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, కేంద్ర రైల్వే, సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తదితర కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. జమ్ముకశ్మీర్‌కు చెందిన ప్రముఖ పారా క్రికెటర్ అమీర్ హుస్సేన్ కూడా ఈ రిసెప్షన్‌లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున వివిధ సినీ, క్రీడా, రాజకీయ రంగాల ప్రముఖులు, దౌత్యవేత్తల్ని ఒకే వేదికపైకి తీసుకువస్తూ రాష్ట్రపతి భవన్‌లో ఎట్ హోమ్ రిసెప్షన్ నిర్వహించడం అనేది ఆనవాయితీగా వస్తోంది. రాష్ట్రపతి భవన్‌లో జాతీయ కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో పాటు అధికారికంగా భారతీయ కళలు, సంప్రదాయాలు, దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే జాతీయ వేదికగా నిలుస్తోంది. సాధారణంగా ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే ఎట్ హోమ్ కార్యక్రమాలకు సెంట్రల్ లాన్ ప్రధాన వేదికగా ఉంటుంది. అంతకుముందు శనివారం ఉదయం రాష్ట్రపతి ముర్ము- దిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాల్ని స్మరించుకున్నారు. ఇక్కడ రాష్ట్రపతితో పాటు త్రివిధ దళాల ఉన్నతాధికారులు కూడా నివాళులు అర్పించారు.

# పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

### జాతీయ స్ఫూర్తిని చాటిన ప్రెస్ క్లబ్

పాలకుర్తి, ఆగస్టు 15(ప్రజాజ్యోతి): 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా




నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి పాలకుర్తి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరిపల్లి అశోక్ మహర్షి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పాత్రికేయుల బాధ్యత ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సమాజ అభివృద్ధికి మీడియా వారధిగా పనిచేయాలని అన్నారు. దేశ ప్రగతిలో యువత కీలక పాత్ర పోషించాలని, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జాతీయ పండుగ మాత్రమే కాకుండా దేశం పట్ల మన బాధ్యతలను గుర్తు చేసే పవిత్రమైన రోజని అన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, గౌరవ అధ్యక్షులు గుమ్మడిరాజుల సాంబయ్య, మాసంపెల్లి నాగయ్య, కోశాధికారి కొత్తకొండ వాసు, దాసరి యాకయ్య, మార్గం సాయి సందేశ్ తేజ, పోగు శ్రీనివాస్, తూటి పర్శరాములు, కమ్మగాని వెంకటేశ్వర్లు, సోమేశ్వర చారి, మూల వెంకటేశ్వర్లు, నంద్యాల ఉమాకర్, చిట్యాల సోమన్న, మాటూరి యాకన్న, మణికంఠ సోమన్న, వైట్ల శ్రీహరి, కీర్తి రాజ్ కమల్, సోమనర్సయ్య , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ కోటలో త్రివర్ణపతాకం రెపరెప

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్య వేడుకలు ప్రజల్లో నూతన ఉత్సాహం, చైతన్యం నింపాలన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి కొత్త ఊపునివ్వాలని ఆకాంక్షించారు. స్వాతంత్య సమరయోధుల త్యాగాలను స్మరించు కోవాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశభక్తి, పరస్పర గౌరవం పెంపొందించాలని అన్నారు. అసమానతలు లేని శాంతియుత, సౌభ్రాతృత్వ భారతదేశాన్ని నిర్మించాలని తెలిపారు. సమరయోధుల త్యాగాలకు అదే నిజమైన నివాళి అని సీఎం వ్యాఖ్యానించారు. సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో 80వ స్వాతంత్య దినోత్సవం జరుపుకోవాలని ఆకాంక్షించారు. నవ భారత నిర్మాణంలో ప్రతి పౌరుడు కర్తవ్యనిష్టతో ముందుకు సాగాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఖమ్మం లో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) యూనియన్ వ్యవస్థాపకులు మామిడి సోమయ్య ఆదేశాల మేరకు ఖమ్మం లో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా, వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు టీడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 ఖమ్మం జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో కలిసి వారు జాతీయ పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో జర్నలిస్టులు,పత్రికారంగం వహించిన పాత్ర అత్యంత కీలకమైనదని గుర్తుచేశారు.ఆనాడు స్వాతంత్ర్య సమరయోధులు ఏ ఆశయాల కోసమైతే పోరాటం చేశారో, వాటిని నేటి తరానికి అందించడంలో మీడియా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.సమాజ హితమే ధ్యేయంగా పనిచేస్తున్న,జర్నలిస్టుల సంక్షేమం కోసం, హక్కుల పోరాటం కోసం ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఐక్యమత్యంతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని



ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, అహర్నిశలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న విలేకరుల సంక్షేమానికి తమ టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ -2843సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిజం వ్యవస్థలో పనిచేస్తున్న విలేకరులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు అందించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి మీకు న్యాయం జరిగే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.రాత్రింబవళ్లు సమాజం కోసం పనిచేసే విలేకరులకు ఐక్యతే ఆయుధమని, హక్కుల సాధన కోసం జర్నలిస్టులందరూ కలిసికట్టుగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఎలాంటి సమస్యనైనా సంఘం దృష్టికి తీసుకువస్తే ముందుండి పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి జర్నలిస్ట్ సమాజ హితాన్ని కోరుకుంటూ, నిజాయితీతో కూడిన వార్తలను ప్రజలకు అందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ,కిరణ్,లింగాల రామ్మూర్తి,నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎలుగోటి వెంకట్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి,టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్,టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, కార్యదర్శి కప్పల మధు గౌడ్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప,ఎర్ర రాజేంద్రప్రసాద్ పి.శ్రీను,వి.విజయ కుమారి,బి.వీరన్న, యాంకర్ కీర్తి జ్యోతి,బంక మధు, కిరణ్, వనం నరేష్,వాకచర్ల సురేష్,చల్లగుండ్ల సతీష్, కొండల్, షేక్ మీరా, షేక్ షబ్బీర్, మేదర నాగరాజు, చిన్నంశెట్టి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967